ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 9-08-2026 పేజీలు : 16

# బైక్ ప్రమాదంలో సెక్యూరిటీ గార్డు ప్రవీణ్ మృతి

**- ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటాం: నాతరి స్వామి**



బెల్లంపల్లి, ఆగస్టు 8 విజన్ఆంధ్ర : తాండూరు మండలం రేచిన గ్రామపంచాయతీకి చెందిన ఎంఆర్పీఎస్ నాయకుడు, సింగరేణి కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డు గోగార్ల ప్రవీణ్ బైక్ ప్రమాదంలో మృతిచెందారు. శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ప్రవీణ్ మృతి చెందడంతో రేచిన గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి బెల్లంపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రికి వెళ్లి పోస్టుమార్టం వద్ద ప్రవీణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రవీణ్‌కు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్న నేపథ్యంలో వారి కుటుంబానికి అండగా ఉంటామని నాతరి స్వామి తెలిపారు. సింగరేణి నుంచి కుటుంబానికి రావాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నాతరి స్వామి వెంట సింగరేణి కాంట్రాక్టు సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఒకే ఆధార్.. రెండు పేర్లు.. రెండు జీతాలు !

**వేర్వేరు శాఖల్లో ఉద్యోగులుగా లక్షల్లో వేతనాలు**
**పోలీసు, విద్య, వైద్యం, రెవెన్యూ శాఖల్లో అనుమానాస్పద కేసులు**
**40 ఆధార్ నంబర్లపై 80 మంది ఉద్యోగులను గుర్తించిన ఆర్థికశాఖ**
**అత్యవసర విచారణకు సీఎస్ ఆదేశాలు**
**అక్రమాలు తేలితే క్రిమినల్ కేసులు.. సహకరించిన అధికారులపైనా చర్యలు**
**వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

అక్కన్నపేట, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపుల్లో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఒకే ఆధార్ నంబర్‌తో వేర్వేరు పేర్లతో, వేర్వేరు శాఖల్లో ఉద్యోగులుగా నమోదై ఇద్దరు చొప్పున జీతాలు పొందుతున్న 80 మంది వివరాలను ఆర్థికశాఖ గుర్తించినట్లు సమాచారం. 40 అనుమానాస్పద ఆధార్ నంబర్లపై ఈ వివరాలు బయటపడినట్లు తెలుస్తోంది.

15 పేజీలో...

# ప్రకృతిపై మనిషి దాడి భావితరాలకు నీటి గండం:

12 పేజీలో...




# శివంపేట బీరు ఫ్యాక్టరీ వ్యర్థ జలాలపై గ్రామస్తుల ఫిర్యాదు

**-- మంజీరా నదిలోకి కాలుష్య జలాల విడుదలపై విచారణ చేపట్టాలని మంత్రికి వినతి**

చౌటకూర్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులోని బీరు ఫ్యాక్టరీ నుంచి వ్యర్థ జలాలు మంజీరా నదిలోకి కలుస్తున్నాయని ఆరోపిస్తూ గ్రామస్తులు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం సమర్పించారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే రసాయన జలాలను సరిగ్గా శుద్ధి చేయకుండానే పైపుల ద్వారా మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా వర్షాలు కురిసే సమయాన్ని ఆసరాగా చేసుకుని వ్యర్థ జలాలను నదిలోకి వదులుతున్నారని గ్రామస్తులు



11 పేజీలో...

# ఎన్నికల్లో పోరు అభివృద్ధిలో ఐక్యత

**-పార్టీలకు అతీతంగా కూకట్‌పల్లి అభివృద్ధికి కలిసి పనిచేద్దాం**
**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతోనూ ఇదే కోరాం**
**బండి రమేష్**

13 పేజీలో...

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గం వసంత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఎంఆర్, విశ్వంభర కాలనీల్లో మాకినేని యాక నారాయణ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. కాలనీల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# విచారణలో నూతన పద్ధతులను ఉపయోగించాలి...

**ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలి..**
**నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి..**
**డిఐజి భాస్కరన్...**

బోధన్, ఆగస్టు 08(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ ఠాణా ను డిఐజి ఆర్. భాస్కరన్ (బాసర జోన్) శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సిబ్బందికి అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలు, ఆయుధాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు ఫిర్యాదుల నమోదు విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. కేసుల దర్యాప్తును



16 పేజీలో...

వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ



హనుమకొండ జిల్లా పరకాల ఆగస్టు 8 పరకాల పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన పస్తం వసంత గత రెండు రోజుల క్రితం పాము కాటుతో మరణించగా ఈరోజు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ కౌన్సిలర్ గూడెల్లి సదన్ కుమార్, మాజీ కౌన్సిలర్ సమన్వయ కమిటీ సభ్యులు పోరండ్ల సంతోష్, ఏకు రాజు, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, నాయకులు పస్తం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లోని పౌష్టికాహారం అందుతుంది



### - కొయ్యడ శ్రీనివాస్ కౌన్సిలర్

హనుమకొండ జిల్లా పరకాల ఆగస్ట్ 8 : ఈరోజు పరకాల పట్టణంలో 19 వార్డులోని అంగన్వాడి సెంటర్లో సి ఎం ఎస్ దగ్గర తల్లిపాల వార్షికోత్సవంలో అంగన్వాడి టీచర్ విజయ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా స్థానిక 19 వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ పాల్గొని ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిపాల వార్షి ఉత్సవాలు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పుట్టిన శిష్యులకు తల్లిపాలను తాగించడం ద్వారా వారి ఆరోగ్య జీవితాలు బాగుంటాయని మరియు అంగన్వాడి సెంటర్లో ఇచ్చేటువంటి పౌష్టికారమైనటువంటి ఆహారం పాలు గుడ్లు బాలామృతం ఆహారం పౌష్టికారంగా అన్నియడం జరుగుతుంది కాబట్టి బాలింతలు పిల్లలు గర్భిణీ స్త్రీలు ఈ ఆహారం తీసుకుని పుట్టబోయే పిల్లలకు మరియు చిన్న పిల్లలకు అందరు కూడా ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడుతుందని తప్పకుండా అందరూ అంగన్వాడి సెంటర్లో ఇచ్చేటువంటి సరుకులను పోస్తుగా ఆహార పదార్థాలను తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు పిల్లలు పాల్గొన్నారు

హనుమకొండ జిల్లా పరకాల ఆగస్టు 8 విజన్ ఆంధ్ర : వ్యవసాయ మార్కెట్ కమిటీ పరకాల 7500 గోదాం చుట్టూ సిసి కోరకు 15 సంవత్సరాల నుండి కార్మికులు హమాలీలు ఇబ్బంది పడ్డారు లారీలు దిగబడుతూ బస్తాలు మోయలేక ఎన్నో కష్టాలు పడ్డారు ఇప్పుడు మన గౌరవ శాసనసభ్యులు. MLA రేవూరి ప్రకాష్ రెడ్డి గారు ఆయన కార్మికుల పట్ల ఎంతగానో కృషిచేసినారు అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అధ్యక్షతనలో సిసి రోడ్డు నిర్మించడం జరిగింది ఇప్పుడు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షులు లంక దాసరి అశోక్ అదేవిధంగా గౌరవాధ్యక్షులు శ్రీపతి రాజయ్య ముఠామేస్త్రి కోగిల శంక ... ల ఐలయ్య ఇ ... బు పాల్గొన్నారు



## రోడ్డుపై "చేపల వేట" భూపాలపల్లిలో బీఆర్ఎస్ యూత్ వినూత్న నిరసన

భూపాలపల్లి జిల్లా అగస్టు 08 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై బీఆర్ఎస్ (టీఆర్ఎస్) యూత్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీఆర్ఎస్ అర్బన్ యూత్ ప్రధాన కార్యదర్శి మహేందర్ యాదవ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వర్షపు నీరు గుంతల్లో నిలిచి చెరువులను తలపిస్తున్నాయని, వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు మండిపడ్డారు. అధికారుల, పాలకుల అలసత్వానికి నిరసనగా రోడ్డుపై చేరిన వర్షపు నీటి గుంతల్లో చేపల వలలు, గాలాలు వేసి చేపలు పడుతూ నిరసన తెలియజేశారు.

ఈ సందర్భంగా యూత్ నాయకులు మరియు మాట్లాడుతూ.. సుభాష్ కాలనీ ప్రధాన రహదారి పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వర్షం పడితే చాలు రోడ్డంతా జలమయమై గుంతలు తేలి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి



నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి, ప్రజల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు వార్డు అధ్యక్షులు మోహన చారి, కంచు రాజేందర్, గట్టయ్య,రాయమల్లు, పృథ్వీ, తిరుపతి, నరసింహా చారి,బ్రహ్మ రెడ్డి,శోభన్ బాబు,యూత్ నాయకులు, జోర్ రాజ్ కుమార్, అంగోతు తిరుపతి, గసిగంటి కుమార్ బానోతు మహేష్,ఆదిత్య బన్నీ మేకల రాజు ఆకాష్, బిఆర్ఎస్వి నాయకులు కొలీజు దిలీప్ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఏరికోరి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నినట్టు ఉంది ఈ ప్రభుత్వ పనితీరు

చాతకాని అసమర్థ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులు నడ్డివిరుస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

భూపాలపల్లి జిల్లా అగస్టు 08 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆశించిన స్థాయిలో వర్షాలు పడక పంటలు ఎండిపోతున్నాయని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు,సాగునీటి అవసరాల కోసమే దేవాదుల ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం నెలకు 6 టి.ఎం.సి ల నీటిని ఎత్తిపోయాల్సి ఉ ండగా,9 పంపులు నడవాల్సిన చోట 6 లేదా 7 మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. పదవులు పొందిన పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నీళ్లు అందడం లేదన్నారు.?రామప్ప నుంచి గ్రావిటీ ద్వారా గణపురం చెరువుకు నీటిని తీసుకురావడానికి మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 18 కోట్లు వెచ్చించి నిర్ణయం తీసుకున్నాం. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను పక్కనపడేసింది. నీటిని తెచ్చే మార్గం ఉన్నా, పంటలను ఎండబెట్టడం బాధాకరం. వెంటనే గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలి అని డిమాండ్



చేశారు.?రైతులకు నీరు అందించడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించడం సరికాదని ఎద్దేవా చేశారు. ఏరికోరి తెచ్చుకున్న ప్రభుత్వమే రైతుల పొట్ట కొడుతోందని,రైతుల పక్షాన బిఆర్ఎస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.అదే విధంగా ?అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని గండ్ర కోరారు. వచ్చే ఆగస్టు 15 నాటికి పెంచిన పింఛన్లను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మరియు గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల సన్నిధానం భవన నిర్మాణానికి భూమి పూజ

### –పూజల్లో పాల్గొన్న గిరీష్ నాయర్ గురుస్వామి, సర్పంచ్ కొమ్ము కృష్ణ.

నందిగామ:ఆగస్టు 08(విజన్ ఆంధ్ర న్యూస్); నందిగామ మండల కేంద్రం సువర్ణభూమి వెంచర్ వద్ద ఉన్న పోచమ్మగుడి ఆవరణలో అయ్యప్ప భక్తులకు సన్నిధానం నిమిత్తం భవన నిర్మాణానికి శనివారం గురుస్వామి గిరీష్ నాయర్,సర్పంచ్ కొమ్ము కృష్ణ లు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించడం కోసం గదుల నిర్మాణాలు తన సొంత నిధుల తోపాటు, దాతల సహకారంతో నిర్మాణం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షుడు దేవళ్లి కుమారస్వామి గౌడ్, ఏఎంసి డైరెక్టర్ చాకలి నర్సింహ,వార్డుసభ్యులు పట్నం కృష్ణ యాదవ్,శివగళ్ల సురేష్,అగ్గి ప్రసాద్ గౌడ్,దార సురేష్,బొమ్మగళ్ళ నర్సింలు,కిట్టు, లింగం నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కేషమోని రామచందర్,ప్రధాన



కార్యదర్శి బుర్రి నరేందర్ రెడ్డి,నాయకులు కృష్ణ గౌడ్,జంగా నర్సింహ,స్వామి,దర్శన్ గౌడ్,ఎర్రగారి స్వామి, తుప్పుడు నరసింహ,కేశమోని అంజయ్య, అభిరెడ్డి,లింగం,సప్పిడి మహేష్,తడకల జంగయ్య,సుమన్, సురేష్,ఏకుల రవి,సంపత్, బొమ్మగళ్ళ లింగం అయ్యప్ప భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# నేడే గాంధారి మైసమ్మ బోనాల జాతర



-రెండు వందలకు పైగా బోనాలు

-భక్తులకు క్యూ లైన్ల ఏర్పాటు

-పోలీసుల భారీ బందోబస్తు

మందమర్రి, (మంచిర్యాల) : ప్రతి ఏటా ఆషాఢ మాస బోనాల పండుగలో భాగంగా ఆదివారం నిర్వహించే బొక్కల గుట్ట పైవే గాంధారి మైసమ్మ తల్లి బోనాల జాతరకు సర్వం సిద్ధం చేశారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు జాతరలో గట్టి బందోబస్తు నిర్వహించనున్నారు. సుమారు 300 మంది పోలీసులు బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ ఆలయానికి రానున్నారు. కాగా శుక్రవారం జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు పారిపెల్లి తిరుపతి తెలిపారు. పోలీస్,ఫారెస్ట్,మున్సిపల్ అధికారులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో జాతర జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే అందుకు సంబంధించిన ఏర్పాట్లను నిత్యం పర్యాయవేక్షిస్తున్నట్లు తెలిపారు. వాహన పూజలు,దర్శనం,కొబ్బరికాయలు,కోళ్ళు,మేకల కటింగ్ కొరకు ప్రత్యేక టికెట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రెండు వందలకు పైగా బోనాలు

ఈ సారి బొక్కల గుట్ట మైసమ్మ బోనాల జాతరలో రెండు వందలకు పై చిలుకు బోనాలను అమ్మవారికి సమర్పించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే బోనాలకు ముందుగానే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. కాగా సమీపంలోని చెట్టు వద్ద నుంచి నెత్తిన బోనాలను ఎత్తుకొని డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయంలో సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సాంప్రదాయం 25 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందని కమిటీ సభ్యులు చెప్తున్నారు.

– మూడు వందల పోలీసులతో బందోబస్తు

ఈ నెల 9 న ఆదివారం జరిగే బోనాల జాతరకు మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సీఐ పర్శ రమేష్,ఆర్కేపీ ఎస్సై జాడి శ్రీధర్ నేతృత్వంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో భద్రత,బందోబస్తు చేయనున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటారని డీసీపీ ఎగ్గడి భాస్కర్ చెప్పారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలలో వాహనాలను ఉంచాలన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు బోనాల జాతరను జరుపుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు. కాగా గత మూడు రోజులుగా రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జాడి శ్రీధర్,పోలీస్ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలలో నిమగ్నులయ్యారు. జాతర ప్రశాంతంగా జరిగేలా చూడాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీధర్ కోరారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా పోచమ్మ ఆలయ పరిసరాల అభివృద్ధి



చేవెళ్ల, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ 12వ వార్డులో పోచమ్మ దేవాలయం చుట్టూ సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మించిన కౌన్సిలర్ అత్తెల్లి మనీషా, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి దంపతులను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత అభినందించారు. బోనాల వేడుకలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలను శుభ్రపరిచి ముస్తాబు చేయడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో దేవాలయ పరిసరాలను పరిశీలించిన చైర్‌పర్సన్ దంపతుల సేవలను కొనియాడారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని కౌన్సిలర్ అత్తెల్లి మనీషా, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి దంపతులు తెలిపారు. భక్తుల సౌకర్యం, కాలనీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టామని వారు పేర్కొన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బోనాల సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు దంపతుల సేవలను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. సమాజ సేవలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు బండారి ఆగిరెడ్డి, వెంకట్ రెడ్డి (డివిఆర్), రాము గౌడ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, అత్తెల్లి ప్రశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి: కటికె నందకిషోర్

## - 79 మీటర్ల జాతీయ జెండాతో ప్రధాన రహదారిపై యాత్ర

చేవెళ్ల ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని హర్ ఘర్ తిరంగా యాత్ర అసెంబ్లీ కన్వీనర్ కటికె నందకిషోర్ కోరారు. శనివారం చేవెళ్లలో హర్ ఘర్ తిరంగా యాత్ర మున్సిపల్ కన్వీనర్ డా. మల్గారి వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ... జాతీయ జెండా పట్ల ప్రజల్లో గౌరవం, దేశభక్తి భావాన్ని పెంపొందించేలా యాత్ర నిర్వహించాలని అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 79 మీటర్ల పొడవైన జాతీయ జెండాను ఏర్పాటు చేసి, ప్రధాన రహదారిపై యాత్రగా తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. యాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, హర్ ఘర్ తిరంగా యాత్ర కో.కన్వీనర్ పత్తి సత్యనారాయణ, నాయకులు అగ్రపల్లి అశోక్, కృష్ణమోహన్, వెంకటేష్ పాగ, పీసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే గణేష్,చేగూరి ప్రవీణ్ రెడ్డి, జయసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కల సాకారం అయినా వేళ - గ్రామస్థుల ఆనంద హేళి

– వీర్లపల్లి,చర్ల అంతిరెడ్డిగూడలో పోచమ్మ దేవాలయాలకు సీసీ రోడ్ల పనులు ప్రారంభం

– 5 లక్షల స్వంత నిధులతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేయూత.

–వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు అధ్వర్యంలో అభివృద్ధి పనులు.

– హర్షం వ్యక్తం చేస్తున్న వీర్లపల్లి,చర్ల అంతిరెడ్డిగూడ గ్రామ ప్రజలు.



నందిగామ : ఆగస్టు 08(విజన్ ఆంధ్ర న్యూస్) ; షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం వీర్లపల్లి,చర్ల అంతిరెడ్డిగూడ గ్రామ శివారులో గల పోశమ్మ గుడులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన స్వంత నిధులు 5 లక్షలతో సీసీ రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చేపట్టారు. ఇన్నో ఏండ్లు గా స్థానికంగా ఉన్న పోశమ్మ గుడులు అభివృద్ధి కి నోచుకోకుండా వెనుకపడ్డాయి. ఈ సందర్భంగా వీర్లపల్లి మరియు అంతిరెడ్డి గూడ గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా,తన సొంత నిధులతో అభివృద్ధి కి ముందడుగు వేశారు. స్థానిక వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు కోరిక మేరకు 5 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేపట్టారు. సర్పంచ్ చిందం పాండు సీసీ రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులు ముందుండి పర్యవేక్షిస్తూ పనులను చేపడుతున్నారు.తమ సమస్యను విని సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేపడుతున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు గ్రామ క్షేమం కొరకు ఎల్లప్పుడూ అహర్నిశలు కృషి చేస్తున్న సర్పంచ్ చిందం పాండు గారిని ఇరు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం లో వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు సిపిఐ పాదయాత్ర



మందమర్రి, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు అంతం పలకాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో మూడో రోజు పాదయాత్ర కార్యక్రమాన్ని క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి,రాష్ట్ర వర్గ సభ్యులు రామడుగు లక్ష్మణ్ మాట్లాడారు. ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేయాల్సిన తరుణంలో వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శన్,రాష్ట్ర సమితి సభ్యులు లింగయ్య,పౌలు, సత్యనారాయణ, సాంబయ్య, మొండి,గోపి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బొగత పరవళ్ళు.. పర్యాటకుల సందడి

వాజేడు,ఆగస్టు8(విజన్ ఆంధ్ర): తెలంగాణ నయాగరాగా పిలవబడుతున్న బొగత జలపాతం వాజేడు మండలం, చీకుపల్లి గ్రామ అడవి ప్రాంతంలో ఉంది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బొగత జలపాతం పరవళ్ళు తొక్కుతుంది. బొగత జలపాతం వద్ద శనివారం పర్యాటకుల సందడి నెలకొంది. సుమారు 50అడుగుల ఎత్తు నుండి నీరు కిందికి జాలువారుతూ పాలనురుగాలా కనిపిస్తుంది. ఈ అందాలు చూసి పర్యటకులు పిదా అవుతున్నారు. అయితే శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో పర్యాటకులకు నీటిలో దిగడానికి అధికారులు అనుమతి ఇవ్వలేదు. పరవళ్ళు తొక్కుతున్న బొగత అందాలను పర్యటకులు తమ తమ మొబైల్ ఫోన్లో చిత్రీకరించుకున్నారు.సందడి చేస్తూ సరదాగా సెల్ఫీలు దిగారు

# గిరిజన యువతకు పారిశ్రామిక ప్రోత్సాహం

**- ఈ నెల 12న ఔత్సాహిక గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు**
**- టీఐసీసీఐ ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహణలి**
**- గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా సమన్వయ కర్త భూక్యా బిక్షపతి నాయక్**

**నంగునూరు మండలం** ఆగస్టు 8 విజన్ ఆంధ్ర గిరిజన యువతలో పారిశ్రామిక రంగంపై అవగాహన పెంపొందించి, స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ప్రోత్సహించేందుకు సిద్దిపేటలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు టీఐసీసీఐ సిద్దిపేట జిల్లా సమన్వయకర్త భూక్యా భిక్షపతి నాయక్ తెలిపారు. ఈనెల 12వ తేదీన సిద్దిపేటలోని అక్షయ హోటల్ లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు ఈ సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ), నేషనల్ ఎస్సీ--ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో, ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఐసీసీఐ) సహకారంతో "ఎంటర్‌ప్రెన్యూర్స్ అవేర్‌నెస్ అండ్ స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్" పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా నంగునూరు బద్దిపడగ ఊర తండాలో శనివారం అవగాహన సదస్సు గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా గిరిజన యువతను కలిసి కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా భూక్యా బిక్షపతి నాయక్ మాట్లాడుతూ గిరిజన యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, ఎంఎస్ఎంఈ సంస్థలు, స్టార్టప్‌లు, వ్యాపారులు, విక్రేతలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, స్వయం సహాయక బృందాల సభ్యులు, వ్యాపార రంగంలోకి అడుగు పెట్టాలనుకునే ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఎంఎస్ఎంఈ రంగంలో అందుబాటులో ఉన్న అవకాశాలు, వ్యాపార ప్రారంభానికి అవసరమైన ప్రాథమిక అంశాలు, ఆర్థిక సహకారం, మార్కెట్ అవకాశాలు తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా వెండర్ డెవలప్‌మెంట్, మార్కెట్ లింకేజీ, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య పెంపు, వ్యాపార అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. ప్రభుత్వ సంస్థలు, పెద్ద కంపెనీలతో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకోవడం, మార్కెట్‌ను గుర్తించడం, తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు



పొందడం వంటి అంశాలపై కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం అందించనున్నారు.
గిరిజన యువతలో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించడం, ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "పాల్గొనండి.. నేర్చుకోండి.. అనుసంధానం చేసుకోండి.. అభివృద్ధి చెందండి" అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్దిపడగ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు శ్రీనివాస్ నాయక్, గిరిజన యువకులు నవీన్ నాయక్, కృష్ణ నాయక్, శేఖర్ నాయక్, సంపత్ నాయక్, ప్రవీణ్ నాయక్, కొండల్ నాయక్, పవన్ నాయక్, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి అండ

### - అకాల మృతికి సంతాపం.. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

నంగునూరు మండలం ఆగస్టు 8 విజన్ ఆంధ్ర : నంగునూరు మండల కేంద్రానికి చెందిన బొజ్జ గోపి అకాల మరణం చెందడం బాధాకరమని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గోపి మృతి విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి, ఆపద సమయంలో నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వారి కష్టాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలిచి, వారికి తోడుగా ఉంటామని పేర్కొన్నారు.

- కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

బాధిత కుటుంబానికి బియ్యం అందజేసి ఆపద సమయంలో అండగా



నిలిచిన వంగ రాజేశ్వర్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్ట సమయంలో స్పందించి సహాయం అందించడం ఎంతో ఊరట ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దన్నపేట సర్పంచ్ సంగు పురేందర్, పప్పు రాజిరెడ్డి, గోవిందారం రవి, పవన్ రెడ్డి, సంపత్, దీకొండ భాను తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## బొగత పరవళ్లు.. పర్యాటకుల సందడి



వాజేడు,ఆగస్టు 8(విజన్ ఆంధ్ర): తెలంగాణ నయాగరాగా పిలవబడుతున్న బొగత జలపాతం వాజేడు మండలం, చీకుపల్లి గ్రామ అడవి ప్రాంతంలో ఉంది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బొగత జలపాతం పరవళ్ళు తొక్కుతుంది. బొగత జలపాతం వద్ద శనివారం పర్యాటకుల సందడి నెలకొంది. సుమారు 50అడుగుల ఎత్తు నుండి నీరు కిందికి జాలువారుతూ పాలనురుగాలా కనిపిస్తుంది. ఈ అందాలు చూసి పర్యటకులు పీదా అవుతున్నారు. అయితే శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో పర్యాటకులకు నీటిలో దిగడానికి అధికారులు అనుమతి ఇవ్వలేదు. పరవళ్ళు తొక్కుతున్న బొగత అందాలను పర్యటకులు తమ తమ మొబైల్ ఫోన్లో చిత్రీకరించుకున్నారు.సందడి చేస్తూ సరదాగా సెల్ఫీలు దిగారు

# పింఛన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### - అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### - టేకులపల్లి ఎంపీడీఓ కొండపల్లి శ్రీదేవి

టేకులపల్లి, (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) : వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని టేకులపల్లి ఎంపీడీఓ కొండపల్లి శ్రీదేవి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పింఛన్లకు అర్హతలు ఇవే..

వితంతు పింఛను: 18 సంవత్సరాలు నిండి ఉండాలి. భర్త మరణ ధృవీకరణ పత్రంతో పాటు రూ. 1.50 లక్షల లోపు ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాలి.

ఒంటరి మహిళ పింఛను: 18 సంవత్సరాలు నిండి ఉండాలి. విడాకుల పత్రం, మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) ధృవీకరణ పత్రం, రూ. 1.50 లక్షల లోపు ఆదాయ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి.

వికలాంగుల పింఛను: వయసుతో సంబంధం లేకుండా 40 శాతం అంగవైకల్యం ఉన్నవారు అర్హులు. చెవిటి వారికి 50 శాతం అంగవైకల్యం ఉండాలి.

గీత కార్మికుల పింఛను: 50 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. గీత కార్మిక సొసైటీ సర్టిఫికెట్ సమర్పించాలి.

నేత కార్మికుల పింఛను: 50 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. హ్యాండ్‌లూమ్ శాఖ జారీ చేసిన ధృవీకరణ పత్రం ఉండాలి.

ఆదాయంతో పాటు భూమి పరిమితి

పింఛన్‌కు దరఖాస్తు చేసుకునే వారి వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలకు మించకూడదు. మెరక భూమి 7.5 ఎకరాలకు మించకుండా ఉండాలి.

పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలి

పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అర్హులు తమ సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలి. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేస్తారు. అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి అర్హత ఉన్న వారికి పింఛన్లు మంజూరు చేస్తారు.



ప్రస్తుతం వృద్ధాప్య పింఛన్లకు మంజూరు లేదు

ప్రస్తుతం వృద్ధాప్య పింఛన్ల మంజూరు ప్రక్రియ లేదని ఎంపీడీఓ కొండపల్లి శ్రీదేవి స్పష్టం చేశారు. ఇతర కేటగిరీలకు అర్హత ఉన్న లబ్ధిదారులు దరఖాస్తు ప్రక్రియపై సందేహాలు ఉంటే స్థానిక పంచాయతీ కార్యదర్శులను లేదా మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు.

# పగడాల పరామర్శ

హనుమకొండ జిల్లా పరకాల ఆగస్టు 8 విజన్ ఆంధ్ర : పరకాల రూరల్ మండలం నాగారం గ్రామానికి చెందిన వావిలాల రాజభద్రయ్య, పల్లెర్ల సారంగపాణి, అలాగే లక్ష్మీపురం గ్రామానికి చెందిన మంగళపల్లి శాంతమ్మ గార్లు ఇటీవల మృతి చెందారు.

ఈ సందర్భంగా నేడు వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు గారు పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు యాదవ్, నాయకులు దండ్రె దేవేందర్, ఎం. క్రాంతి యాదవ్, గొట్టె మొగిలి, రాజు, వి. మొగిలి, బూత్ అధ్యక్షులు బిక్షపతి, సీహెచ్. మహేందర్ రెడ్డి, ఏ. సురేష్, పి. రాంబాబు, రవి, ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో అధ్వానంగా రోడ్లు..

## - జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి మండిపాటు



గజ్వేల్, 08 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో రోడ్ల దుస్థితిపై తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా చెప్పుకునే గజ్వేల్‌లో "పేరు గొప్ప.. ఊరు దిబ్బ" చందంగా పరిస్థితి తయారైందని ఆయన విమర్శించారు. నిత్యం వేలాది మంది ప్రజలు, భక్తులు ప్రయాణించే కోట మైసమ్మ ఆలయం ముందు భాగంలో, పాండవుల చెరువుకు వెళ్లే మార్గంలో రోడ్లు పెద్ద పెద్ద గుంతలతో అధ్వానంగా మారాయన్నారు. మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా పనిచేసినా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నా మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధిని, ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. వెంటనే మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి 20 వార్డుల్లోని రహదారుల గుంతలను పూడ్చి, మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దళారులను నమ్మవద్దు

బోథ్, ఆగస్టు 8. (విజన్ ఆంధ్ర) :ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో దళారులను నమ్మవద్దని ఎంపిడిఓ రమేష్ అన్నారు. శనివారం ఆయన బోథ్, పిప్పలధరి గ్రామాలలో రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించుటకు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ దశలో గుడిసెలలో నివసించే పేదలకు ప్రాధాన్యత ఇస్తున్నందున గుడిసెలలో నివసించే వారి యొక్క వివరాలను గజిటెడ్ ఆఫీసర్ అప్లికేషన్లో నిక్షిప్తం చేయడం జరిగిందని అన్నారు. దశలవారీగా అర్హులైన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేయిస్తామని ఎవరైనా దళారులు చెబితే నమ్మవద్దని, ఏమైనా సందేహాలు ఉంటే పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకోవాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అశోక్, పంచాయతీ సిబ్బంది అన్వేష్ , ఫ హీం, మణి తదిత రులు పాల్గొన్నారు.



# ఈనెల 16న జరిగే గౌడన్నల బస్సు యాత్రను జయప్రదం చేయండి

**హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర :** పరకాల నియోజకవర్గం నడికుడ మండలంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు లిపోశాల అశోక్ గౌడ్‌లి గారి ఆధ్వర్యంలో నర్సక్కపల్లె కొకొండ ధర్మారం కంటాత్మకూర్ నడికూడా గ్రామాలలో గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు లిబుర్ర కృష్ణమూర్తి ముక్కెర రాజు పల్లె రామస్వామి మండ రాందాస్ నారగాని రమేష్‌లి గార్ల అధ్యక్షతన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోటపోతుల రమణ గారి ధ్వర్యంలో చేపడుతున్నటువంటి బస్సు యాత్ర పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది .

ఈ యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లిఆముదాలపెల్లి మల్లేశం గౌడ్‌లి గారు పాల్గొని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది

ఈ సందర్భంగా లిమల్లేశం గౌడ్‌లి మాట్లాడుతూ గీతన్నలకు 4000 రూపాయలు పెన్షన్ ప్రమాద బీమా 10 లక్షల ఎక్స్ గ్రేషియా మోటార్ వాహనాలు ఇవ్వాలని పెండింగ్ ఎక్స్ గ్రేషియాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు

ఈ యొక్క బస్సు యాత్రకు పూర్తి మద్దతు ప్రకటించిన నర్సక్కపల్లి గ్రామ సర్పంచ్ లికోడెపాక ఐలయ్యలి గారికి కల్లుగీత కార్మిక సంఘం



నాయకులు కృతజ్ఞతలు తెలిపినారు

ఈ యొక్క కార్యక్రమంలో

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు లిబండి సదానందం గౌడ్ మార్క రఘుపతి గౌడ్ బుర్ర రాజమౌళి గౌడ్ గునిగంటి రవి గౌడ్ బుర్ర రామ్మూర్తి గౌడ్ మార్కా బాబుగౌడ్ పల్లె వెంకన్న పిల్లల తిరుపతిలి కల్లుగీత కార్మిక సంఘం పరకాల మండల ప్రధాన కార్యదర్శి లిగునిగంటి బుచ్చి రాములులి మండల లిఉపాధ్యక్షులు శ్రీధర్ ముంజ విజేందర్‌లి మరియు ఆయా గ్రామాల కల్లు గీతా కార్మికులు పాల్గొన్నారు

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

## - గ్రామ సర్పంచ్ లక్ష్మి కొండయ్య

గజ్వేల్ రూరల్, 08 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర): నిజాం పాలనలో వెట్టిచాకిరి, అక్రమ పన్నులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలిచారని గ్రామ సర్పంచ్ లక్ష్మీ కొండయ్య పేర్కొన్నారు. శనివారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా కొడకండ్ల గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పండుగ సాయన్న తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ప్రజా వీరుడని కొనియాడారు. పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి అని వారన్నారు, బలహీన వర్గాల సంక్షేమానికే తన జీవితాన్ని అంకితం చేశారనిఅని, ఆయన గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ అరిగే అశోక్ కుమార్, గ్రామ పెద్దలు కొడిత్యాల భాస్కర్, సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంక్షేమ సమితి యూత్ అధ్యక్షులు



కర్నాల గణేష్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఇప్ప నర్సింలు కర్నాల రాజేశం,కర్నాల ముత్యాలు, గుడ్డ బాల్ నర్సు, గుడ్డ యాదగిరి, తలారి రవి, కర్నాల నరేష్, తలారి మల్లయ్య, తలారి రవీందర్, గొల్లపల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి లో మద్యం "సిండికేట్ " దందా

## - పట్టించుకోని జిల్లా యంత్రాంగం

భూపాలపల్లి జిల్లా అగస్టు 08 (విజన్ ఆంధ్ర ) ఈ ఆటోలను చూసి ఇవి ఆటో కన్సల్టెన్సీ అనుకుంటే పొరపాటే కాదు కాదు ఇవి మన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మరియు మండలంలో భూపాలపల్లి లో ఉన్నటువంటి బ్రాండ్ షాపులు అందరూ కలిసి సిండికేట్ గా ఏర్పడి భూపాలపల్లి సుభాష్ కాలనీ లో ఉన్నటువంటి ఓ భవనాన్ని అద్దెకు తీసుకొని సిండికేట్ కార్యాలయం గా ఏర్పాటు చేసుకున్నారు బ్రాండ్ షాపులలో వచ్చే స్టాక్ ను వీరందరూ కలిసి ఒక్క దగ్గర చేర్చుకొని భూపాలపల్లి లో ఉన్నటువంటి బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసే ఆటోలు వీటిని మీరు పొరపాటున కూడా చూడవద్దు ఎందుకంటే అదో పెద్ద చరిత్ర. చెప్తా వినండి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి బెల్టు షాపులకు మద్యం మందు సరఫరా చేసే ఆటోలు ఇవి ప్రతిరోజు ఉదయం పాల ప్యాకెట్లు రాకముందే ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు సుభాష్ కాలనీ లో ఉన్నటువంటి "సిండికేట్ "కార్యాలయం నుండి వివిధ రూట్లో వెళ్లేందుకు మద్యం (మందు)ను లోడ్ చేసుకొని వివిధ రూట్లో మద్యం సరఫరా చేసేందుకు వెళ్తాయి. ఒకరోజు రెండు రోజులు పాల ప్యాకెట్లు రాకుండా ఉంటాయి కానీ ఎంత వర్షం వచ్చినా ఎంత గాలి వచ్చినా తుఫాన్ వచ్చినా ఆ బ్రహ్మదేవుడు ఆపినా కూడా ఈ మద్యం సరఫరా ఆటోలు తప్పకుండా వస్తాయి గ్రామాలలో కాలనీలలో బెల్ట్ షాపులు ఎక్కువైపోయాయని పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు విన్నవించిన పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యువకులు మరియు సింగరేణి కార్మికులు ఈ ఏరియాలో నివసిస్తున్నటువంటి యువకులు మద్యానికి పానిసై వారి కుటుంబాన్ని చెన్నాభిన్నం చేస్తున్నాయి అయినా వారికీ డబ్బుసంపాదన కావాలి ఎవరి కుటుంబాలు చేదిరి పోయినా అవన్నీ పట్టించుకోరు. ఏ కాలనీలో చూసినా బెల్ట్ షాపుల హడావుడి దర్శనమిస్తున్నాయి. బ్రాండీ షాపులల్లో ఉండాల్సిన ప్రముఖ కంపెనీ బ్రాండ్ ల మందు షాపులల్లో అమ్మకుండా బెల్టు షాపుల్లో సరఫరా చేసి డబ్బులు పోగు చేసుకుంటున్నారు ఎందుకంటే బ్రాందీ షాపుల అమ్మితే ఏమొస్తుంది బెల్ట్ షాప్ కు అమ్మితే కోటర్కు 20 నుండి 30 రూపాయలు అదనంగా వస్తాయి కాబట్టి ఎక్కువ శాతం బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు. అయినా జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ మరియు జిల్లా యంత్రాంగం ఉన్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు మరియు జిల్లాలో ఉన్నటువంటి పోలీస్ యంత్రాంగం మరియు ఉన్నతాధికారులు ఈ బెల్ట్ షాప్ లపై నిఘా పెట్టి వాటిని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.



# ఎమ్మెల్యే చొరవతో బుచ్చయ్యపల్లి అంగన్‌వాడీకి కరెంటు

బెల్లంపల్లి ఆగస్టు 8 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ మీటర్ లేకపోవడం అలాగే గోస్కుల ఓదేలు, శిలువేరు కళ ఇళ్ల ముందు చీకటి సమస్యను గ్రామ సర్పంచ్ జాడి మహేశ్వరి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏఈ రామ్ మనోహర్‌తో మాట్లాడారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ పోల్స్, లైన్ ఏర్పాటు చేశారు. ఇళ్ల ముందు చీకటి సమస్యను కూడా పరిష్కరించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవతో సమస్యలు పరిష్కారం కావడంతో బుచ్చయ్యపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి, విద్యుత్ శాఖ ఏఈ రామ్ మనోహర్‌కు సర్పంచ్ జాడి మహేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్యే చొరవతో బుచ్చయ్యపల్లి అంగన్‌వాడీకి కరెంటు**

బెల్లంపల్లి ఆగస్టు 8 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ మీటర్ లేకపోవడం అలాగే గోస్కుల ఓదేలు, శిలువేరు కళ ఇళ్ల ముందు చీకటి సమస్యను గ్రామ సర్పంచ్ జాడి మహేశ్వరి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏఈ రామ్ మనోహర్‌తో మాట్లాడారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ పోల్స్, లైన్ ఏర్పాటు చేశారు. ఇళ్ల ముందు చీకటి సమస్యను కూడా పరిష్కరించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవతో సమస్యలు పరిష్కారం కావడంతో బుచ్చయ్యపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి, విద్యుత్ శాఖ ఏఈ రామ్ మనోహర్‌కు సర్పంచ్ జాడి మహేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థినుల ఇబ్బందులు తొలగించేందుకు నూతన హాస్టల్ నిర్మించాలి

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**



చేవెళ్ల, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర) : ఎస్సీ బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ కోరారు. ప్రస్తుత భవనంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతన వసతి గృహం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం వసతి గృహాన్ని సందర్శించిన అరుణ్ కుమార్ విద్యార్థులు, వార్డెన్‌తో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. వసతి గృహంలోని సౌకర్యాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థినులకు అవసరమైన వసతి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల వారి చదువుపై ప్రభావం పడే పరిస్థితి ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకంగా స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన వసతి గృహం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు ముందుకు రాకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆందోళన చేపడతామని అరుణ్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**- సీపీఐ ప్రజా పోరు యాత్రలో నేతల పిలుపు**



బెల్లంపల్లి ఆగస్టు 8 విజన్‌ఆంధ్ర : నెన్నెల మండల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. సీపీఐ చేపట్టిన ప్రజా పోరు యాత్రలో భాగంగా మూడో రోజు నెన్నెల మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కేంద్ర కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి, నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజల జీవన పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. యువతకు ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య పెరుగుతోందని తెలిపారు.

విద్య, వైద్య రంగాలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని కోరారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, పట్టణ కార్యదర్శి రాజమౌళి, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యులు జీ సినిమాలు, రత్నం రాజ్యం, నాయకులు బొంకూర్ రామచందర్, రత్నం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఆదివాసీ ప్రజల హక్కులు, సంస్కృతి, భాషలు, సంప్రదాయాలు, జీవన విధానం, భూమి--అటవీ హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం.

1994 డిసెంబర్ 23న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసీ ప్రజల దినోత్సవంగా ప్రకటించింది. ఈ తేదీ 1982 ఆగస్టు 9న జెనీవాలో సమావేశమైన ఐక్యరాజ్యసమితి ఔశీఱ-ఱఅస్ర +ౌఱశ్రీఱజూ శీఅ ×అ౭ఱస్రవఅశీబం౯శీజూబ్రీశ్రీఱశీఅం తొలి సమావేశాన్ని గుర్తుచేస్తుంది.

ఆదివాసీ ప్రజలు ఎవరు?

ఆదివాసీ ప్రజలు అనేవారు తమ ప్రాంతాలతో చారిత్రకంగా, సాంస్కృతికంగా, సామాజికంగా ప్రత్యేకమైన అనుబంధం కలిగి ఉన్న సమూహాలు. ప్రత్యేకమైన భాషలు, మాండలికాలు, సంప్రదాయ ఆచారాలు, పండుగలు, ప్రత్యేకమైన కళలు, సంగీతం, నృత్యాలు, ప్రకృతితో అనుసంధానమైన జీవన విధానం, సంప్రదాయ వ్యవసాయం, అటవీ ఆధారిత జీవనోపాధి, తరతరాలుగా కొనసాగుతున్న జ్ఞానం, వైద్య పద్ధతులు.

భారతదేశంలోని ఆదివాసీలు

భారతదేశంలో ఆదివాసీ సమూహాలను రాజ్యాంగ పరంగా ప్రధానంగా “షెడ్యూల్డ్ ట్రైబ్స్ గా గుర్తిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో గోండ్, కోయ, భీల్, సంతాల్, ముండా, ఓరావ్, బైగా, కొండరెడ్డి తదితర అనేక గిరిజన సమూహాలు ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో కూడా అనేక గిరిజన సమాజాలు నివసిస్తున్నాయి. గోండ్, కొలాం, ప్రధాన్, నాయక్‌పోడ్, తోటి, కోయ, చెంచు, కొండారెడ్డి, ఆంధ్ వంటి ఆదివాసీ సమూహాలు ఉన్నాయి. ఆదివాసీ జీవన విధానంలో అడవులకు ప్రత్యేక స్థానం ఉంది. ఆహారం, ఔషధ మొక్కలు, ఇంధనం, అటవీ ఉత్పత్తులు, జీవనోపాధి మాత్రమే కాకుండా అడవి వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలతో కూడా ముడిపడి ఉంటుంది.

భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం ప్రత్యేక రక్షణలు, అవకాశాలను కల్పించింది. ముఖ్యంగా 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనలో గిరిజనుల ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటాయి. అలాగే ౯జుూూ చట్టం, 1996 ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గ్రామసభలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించబడింది. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్, 2006 (అటవీ హక్కుల చట్టం) ద్వారా అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తూ, అటవీపై ఆధారపడుతున్న అర్హులైన గిరిజనులు మరియు ఇతర సంప్రదాయ అటవీ నివాసుల హక్కులకు చట్టపరమైన గుర్తింపు కల్పించే వ్యవస్థ ఏర్పడింది.

భాషలు, సంస్కృతి పరిరక్షణ

ప్రపంచంలోని అనేక ఆదివాసీ భాషలు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. అందుకే ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మాతృభాషలో విద్య, స్థానిక భాషల పరిరక్షణ, జానపద కళల ప్రోత్సాహం, సంప్రదాయ నృత్యాలు, పాటల పరిరక్షణ, యువతకు సంస్కృతి గురించి అవగాహన వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తారు.

“ఆదివాసీలను కేవలం అభివృద్ధి పథకాల లబ్ధిదారులుగా కాకుండా, వారి హక్కులు మరియు నిర్ణయాధికారంతో కూడిన సమాజంగా గుర్తించడం” ఈ దినోత్సవం యొక్క విస్తృత సందేశంగా చెప్పవచ్చు.

వాతావరణ మార్పులు, అడవులపై ఒత్తిడి, భూవినియోగ మార్పులు, భాషల అంతరించిపోవడం వంటి సమస్యల నేపథ్యంలో ఆదివాసీ సమాజాల సంప్రదాయ జ్ఞానం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రకృతి సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ, స్థిరమైన వ్యవసాయం వంటి అంశాల్లో ఆదివాసీ సమాజాల అనుభవం ముఖ్యమైనదిగా పరిగణించబడుతోంది. ఆదివాసీ దినోత్సవం కేవలం వేడుకల రోజు మాత్రమే కాకుండా, హక్కులు, అస్తిత్వం, ఆత్మగౌరవం, భాష, సంస్కృతి, భూమి మరియు అడవుల పరిరక్షణపై చర్చించుకునే రోజు. ఐటీడీఏ ఉట్నూర్ పీవో మంద మకరందు ఆధ్వర్యంలో ఆదివాసులు ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తారు.

రచయిత: అర్క సంతోష్ 7799119498

# ఇలాగైతే కుబేరుడూ కూలికి వెళ్తాడు!

ఉచిత పథకాలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు
కోటీశ్వరులకూ రైతుబంధు ఇస్తారా?
ఒక్క తెల్లకార్డునైనా తొలగించగలరా?
రాష్ట్రంలో 1.03 కోట్ల కుటుంబాలకు ఉచిత పథకాలా?
భవిష్యత్ తరాలకు ఏం మిగులుతుంది?
– సామాజిక కార్యకర్త పాపన్న గారు శ్రీనివాస్ రెడ్డి

అక్కన్నపేటఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): పరిమితికి మించి ఉచిత పథకాలు అమలు చేస్తూ పోతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదంలో పడుతుందని తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "కూర్చుంటే సొమ్ము.. నిలుచుంటే సొమ్ము.. ఇలా అన్నింటికీ ఉచిత పథకాలు అమలు చేస్తే కుబేరుడైనా కూలి పనికి వెళ్లాల్సి వస్తుంది" అంటూ జస్టిస్ నగేశ్ భీమపాక ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉచిత పథకాల కారణంగా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని, ఈ విధానం దీర్ఘకాలం ఆచరణ సాధ్యం కాదని పేర్కొన్నారు.

కంటోన్మెంట్ బోర్డుకు రూ.33.42 కోట్లు విడుదల చేయాలని 2024లో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జె. రామకృష్ణ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు.

సుల్తానియా వ్యక్తిగత హాజరు

హైకోర్టు ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. గత మే నెలలో రూ.24 కోట్లు చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని ఆరు నెల్లో వాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని కోర్టుకు తెలిపారు. చెల్లింపులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేస్తామని వెల్లడించారు.

ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. కోర్టు ఉత్తర్వులు జారీ చేసి రెండేళ్లు గడిచినా మొత్తం సొమ్ము చెల్లించలేదని తెలిపారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం కంటే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

కోటీశ్వరులకు రైతుబంధు ఎందుకు?

"మనకు వచ్చే ఆదాయమెంత? ఖర్చెంత? రాష్ట్ర బడ్జెట్‌లో జీతాలు, అప్పులు చెల్లించిన తర్వాత మిగిలినదంతా సంక్షేమ పథకాలకే వెచ్చించే పరిస్థితి ఉంది. బైక్, ఐఫోన్ వంటి సౌకర్యాలు ఉన్నవారు కూడా ఉచిత బియ్యం కోసం వెళ్తున్నారు. కోటీశ్వరులకు కూడా రైతుబంధు ఎందుకు ఇవ్వాలి? ప్రభుత్వంపై ఎంత భారం పడుతోంది? భవిష్యత్‌లో పిల్లలకు ఏం మిగులుతుంది?" అని న్యాయమూర్తి ప్రశ్నించారు.

ఒక్క తెల్లకార్డునైనా తొలగించగలరా?

రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత పథకాలపై న్యాయమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఒక్క తెల్లకార్డునైనా తొలగించగలరా? తొలగిస్తే అదో రాజకీయ సమస్యగా మారుతుంది. శాఖాపరమైన వ్యవహారాల్లో ఒక్కో అధికారిపై వేలాది కేసులు ఉన్నాయి. అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి. రేపు మీరే ముఖ్యమంత్రి అయినా ఇదే పరిస్థితి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు.

"ఇది రాజకీయ ఉపన్యాసం కాదు.. ఆవేదనతో చెబుతున్న మాటలు. అప్పులు తీర్చేందుకు ప్రభుత్వ భూములను విక్రయిస్తుంటే భవిష్యత్ తరాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు.

ఎర్రబస్సు నుంచి ఎయిర్‌బస్‌కు వెళ్లే ఎంతకాలం?

"అప్పు చేసి ఎవరైనా బెంజ్ కారు కొంటారా? ఎర్రబస్సులో వెళ్లే వాళ్లం.. ఎయిర్‌బస్‌లో వెళ్తామంటే ఆ కుటుంబం ఎంతకాలం నిలబడుతుంది?" అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో సుమారు 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా, 1.03 కోట్ల కుటుంబాలకు ఉచిత పథకాలు అందుతున్నాయని పేర్కొంటూ.. "ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఇది దీర్ఘకాలం ఆచరణ సాధ్యం కాదు. సమాజం ప్రమాదంలో పడబోతోంది. ఇవన్నీ ఎంతవరకు సాధ్యమో ప్రభుత్వాలే నిర్ణయించుకోవాలి" అని జస్టిస్ నగేశ్ భీమపాక వ్యాఖ్యానించారు. చెల్లింపులకు సంబంధించిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ కేసు తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు.

## ఇంద్రానగర్ కాలనీలో ఘనంగా పండుగల సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు.

పరిగి, ఆగస్టు 08(విజన్ ఆంధ్ర ): పరిగి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 17వ వార్డులో పండుగల సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను కాలనీ ముదిరాజ్ యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగల సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగల సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువకులు బి. యాదయ్య, జి. గోపాల్, జి. నరసింహులు, బి. శ్రీనివాస్, బి. నరేష్, జి. మహేష్, బి. రాకేష్, బి. శ్రీధర్, జి. కిరణ్, జి. సాయి, బి. వరుణ్, బి. సంజు, జి. రాజు, జి. గణేష్, జి. చరణ్, ర. శివ, జి. బాలు, బి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 8 ( విజన్ ఆంధ్ర) ఆర్మూర్ నియోజకవర్గంలోని తొండకూర్ శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ దుస్తులతో హాజరై ప్రత్యేక అవకాశం గా నిలిచారు.

విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలిసి బోనాలు ఎత్తుకొని పండుగ ప్రత్యేకత తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గురించి చర్చించుకున్నారు

ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నరేష్ ఇన్చార్జి స్వామి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..



## పుట్టినరోజున భక్తులకు అన్నప్రసాద వితరణ



చేవెళ్ల, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర) : భార్య లావణ్య పుట్టినరోజును సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించడం ఆనందంగా ఉందని దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి పుష్కరిణి సమీప హనుమాన్ దేవాలయంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ... పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించడం ద్వారా మనసుకు ఆనందం కలుగుతుందని అన్నారు. ఆకలితో ఉన్న వారికి భోజనం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి శనివారం ఆలయంలో నిర్వహించే అన్నప్రసాద వితరణలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సమాజం పట్ల బాధ్యత పెంపొందుతుందని తెలిపారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని మధుసూదన్ గుప్తా వెల్లడించారు. కార్యక్రమంలో మధుసూదన్ గుప్తా కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు బండారి ఆగిరెడ్డి, వెంకట్ రెడ్డి (డివిఆర్), నర్సింలు, మద్దెల శ్రీనివాస్, గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భాగ్యరథి డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు

అమ్మవారి వేషధారణతో అలరించిన విద్యార్థులు
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): భాగ్యరథి డిగ్రీ కళాశాలలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారి వేషధారణలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా విద్యార్థుల కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నల్ల జైశంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను వారు అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. బోనాల పండుగ భక్తి, ఐక్యత, క్రమశిక్షణతో పాటు తెలంగాణ సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని సూచించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన
- టీఎస్ యూటీఎఫ్

మల్లూర్, ఆగస్టు 07 విజన్ ఆంధ్ర : పాఠశాలలు, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని యూఎస్‌పీసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మల్లూర్ మండలంలోని తాడిచెర్ల, మల్లారం, పెద్ద తూండ్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్, టి సుదర్శనం, టీఎస్ యూటీఎఫ్ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి, మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి ఆగస్టు 15 లోపు పీఆర్సీ నివేదికను తెప్పించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, బదిలీలు–పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలని, జీఓ 25ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో తగినంత మంది టీచర్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. జీఓ 317 బాధితులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 12, 13 తేదీల్లో తహసిల్దారు కార్యాలయాల ఎదుట నిరసనలు, ఆగస్టు 19న జిల్లా కేంద్రంలో, 29న రాష్ట్ర రాజధానిలో మహాధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొడెపాక రమేష్, టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ రమేష్ నాయక్, మండల బాధ్యులు శర్మ, యోగానంద్, ఎం ప్రకాష్, పి. సత్యనారాయణ, జి. రఘువీర్, పూర్ణ, స్వర్ణలత, శ్రీధర్, యాకూబ్ పాషా, చంద్ర ప్రకాష్,ఎల్ రాజు నాయక్, సమ్మయ్య, మానస, సుజాత, మిట్ట రమేష్ ఆర్ రాజారావు, కవిత, నర్మద, పి. శ్రీలత, ఏ. స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నేడే గాంధారి మైసమ్మ బోనాల జాతర

## -రెండు వందలకు పైగా బోనాలు

## -భక్తులకు క్యూ లైన్ల ఏర్పాటు

## -పోలీసుల భారీ బందోబస్తు



మందమర్రి, (మంచిర్యాల) : ప్రతి ఏటా ఆషాడ మాస బోనాల పండుగలో భాగంగా నిర్వహించే బొక్కల గుట్ట హైవే గాంధారి మైసమ్మ తల్లి బోనాల జాతరకు సర్వం సిద్ధం చేశారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు జాతరలో గట్టి బందోబస్తు నిర్వహించనున్నారు. సుమారు 300 మంది పోలీసులు బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ ఆలయానికి రానున్నారు. కాగా శు క్రవారం జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు పారిపెల్లి తిరుపతి తెలిపారు. పోలీస్,ఫారెస్ట్,మున్సిపల్ అధికారులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో జాతర జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే అందుకు సంబంధించిన ఏర్పాట్లను నిత్యం పర్యాయవేక్షిస్తున్నట్లు తెలిపారు. వాహన పూజలు,దర్శనం,కొబ్బరికాయలు,కోళ్ళు,మేకల కటింగ్ కొరకు ప్రత్యేక టికెట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**రెండు వందలకు పైగా బోనాలు**

ఈ సారి బొక్కల గుట్ట మైసమ్మ బోనాల జాతరలో రెండు వందలకు పై చిలుకు బోనాలను అమ్మవారికి సమర్పించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే బోనాలకు ముందుగానే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. కాగా సమీపంలోని చెట్టు వద్ద నుంచి నెత్తిన బోనాలను ఎత్తుకొని డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయంలో సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సాంప్రదాయం 25 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందని కమిటీ సభ్యులు చెప్తున్నారు.

**మూడు వందల పోలీసులతో బందోబస్తు**

ఈ నెల 9 న ఆదివారం జరిగే బోనాల జాతరకు మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సీఐ పర్ష రమేష్,ఆర్కేపీ ఎస్సై జాడి శ్రీధర్ నేతృత్వంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో భద్రత,బందోబస్తు చేయనున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటారని డీసీపీ ఎగ్గడి భాస్కర్ చెప్పారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలలో వాహనాలను ఉంచాలన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు బోనాల జాతరను జరుపుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు. కాగా గత మూడు రోజులుగా రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జాడి శ్రీధర్,పోలీస్ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాలలో నిమగ్నులయ్యారు. జాతర ప్రశాంతంగా జరిగేలా చూడాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీధర్ కోరారు.

# శ్రీ అక్షర పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



ముధోల్:08ఆగస్టు:విజన్ ఆంధ్ర. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శ్రీ అక్షర పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యా యులు భక్తి శ్రద్ధలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పోతరాజు, శివసత్తుల వేషధారణల తో నృత్యాలను చేసి పలువురని ఆకట్టుకున్నారు. ముత్యాలమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జరీకోట్ సుభాష్ మాట్లాడుతూ.. తెలంగాణ లోనే బోనాల పండుగ ఎంతో గొప్ప పండుగ అని అన్నారు. పండుగ ప్రాముఖ్యత, సాంస్కృతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయికుమార్, ఉపాధ్యాయులు మధు, సంతోష్, మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి

ముధోల్:ఆగష్టు 08:విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన ముధోల్ లోని ముదిరాజ్ సంఘ భవనంలో శనివారం బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. పండుగ సాయన్న కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పరిగిలో 99 శాతం పూర్తయిన ఎస్ఐఆర్ ప్రక్రియ

## - మరో రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేస్తాం

## - టీపీసీసీ జనరల్ సెక్రటరీ జంగా రెడ్డి



పరిగి, ఆగస్టు 8(విజన్ ఆంధ్ర ) : పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ 99 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను మరో రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, పరిగి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ జంగా రెడ్డి తెలిపారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో నిర్వహిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో స్థానిక ఎమ్మెల్యే ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎ లకు అవసరమైన శిక్షణ, సూచనలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సార్ ప్రక్రియను ప్రత్యేక దృష్టితో చేపట్టినట్లు జంగా రెడ్డి తెలిపారు. ప్రతి బూత్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎల

సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లను సంప్రదిస్తున్నారని చెప్పారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణతో పాటు ఓటర్లకు సార్ పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా రెండు రోజుల సమయం ఉన్నందున, అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ ఫారాలను సమర్పించాలని జంగా రెడ్డి విజ్ఞప్తి చేశారు. సార్ ప్రక్రియపై సందేహాలు ఉన్నవారు తమ పరిధిలోని బిఎల్ఎల, బూత్ స్థాయి నాయకులు, సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు అని జంగా రెడ్డి అన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

"ఓటు హక్కు మన హక్కు మాత్రమే కాదు.. మన బాధ్యత కూడా. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడంతో పాటు, ఎన్నికల సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలి" అని అన్నారు.

సార్ ప్రక్రియను విజయవంతం చేయడంలో పరిగి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎలు, బూత్ స్థాయి శ్రేణులు చేస్తున్న కృషిని జంగా రెడ్డి అభినందించారు. ప్రతి బూత్‌ను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ఓటర్లకు అవసరమైన సహకారం అందిస్తున్నారని తెలిపారు. మిగిలిన రెండు రోజులు ఉత్సాహంతో పనిచేసి నియోజకవర్గంలో సార్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఓటుకు సమానమైన విలువ ఉంటుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పరిగి నియోజకవర్గంలో సార్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగేందుకు సహకరిస్తున్న ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఎలు, బూత్ స్థాయి శ్రేణులకు జంగా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో సార్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసి, అర్హత కలిగిన ప్రతి ఓటరి హక్కును పరిరక్షించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాంరెడ్డి, పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజపుల్లారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అశోక్, కౌన్సిలర్ ఏజాజ్, కో–ఆప్షన్ సభ్యులు అక్బర్, ఎర్రోలర్లు నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా బోనాల పండుగ

ముధోల్, ఆగస్టు 08 :విజన్ ఆంధ్ర ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పాఠశాల ఆవరణలో భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ముధోల్, 08ఆగస్టు : విజన్ ఆంధ్ర : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాల్యమిత్రుని కుటుంబానికి ముధోల్ మండలంలోని అష్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2008-09 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు బాసటగా నిలిచారు.మండలంలోని అష్ట గ్రామానికి చెందిన రావుల దేవన్న గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కుటుంబ పోషణ ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థు లు పోగుచేసిన రూ.10వేల రూపాయల ను కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.కష్ట సమయం లో స్నేహితులు తోడుగా ఉంటారని విద్యార్థులు తెలిపారు. స్నేహితులు కుటుంబానికి అండగా ఉంటామని ఆర్థిక సాయం అందజేసి భరోసాను కల్పించారు.

## 250 రోజులకు చేరిన ఎర్రవల్లి భూ నిర్వాసితుల దీక్షలు

**- గోకారం రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించి గ్రామాలను ముంపు నుంచి కాపాడాలని డిమాండ్**

చారకొండ,ఆగస్టు 8(విజన్ ఆంధ్ర)నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 250 రోజులకు చేరుకున్నాయి. డిండి--నార్లాపూర్ ఎత్తిపోతల పథకంలో భాగంగా గోకారం వద్ద ప్రతిపాదించిన రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి తమ గ్రామాలను ముంపు నుంచి కాపాడాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.

రిజర్వాయర్ నిర్మాణంతో తమ ఇళ్లు, సాగుభూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి గోకారం రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించాలని వారు కోరుతున్నారు.సమస్య పరిష్కారం కోసం గతంలో గ్రామస్థులు సర్పంచ్ ఎన్నికలను సైతం బహిష్కరించారు. నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్అండ్ఆర్ ప్రక్రియను పునఃపరిశీలించి,గ్రామాలను ముంపు నుంచి రక్షించేలా నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.తమ డిమాండ్లు పరిష్కరించే వరకు దీక్షలు, ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. "మా భూములు మాకు కావాలి.. మా ఊరు మాకు దక్కాలి" అంటూ 250 రోజులుగా శాంతియుతంగా కొనసాగుతున్న ఈ పోరాటంపై ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ కృషి వల్లే పంటలకు నీళ్లు

పెబ్బేరు, ఆగస్టు 8: ఎలినో పేరు చెప్పి, పంటలు పండకుండా చేస్తున్నారని నీళ్లు వదిలితే పంటలు పండుతాయని . బోనస్ ఇవ్వాల్సి వస్తది అని ఈ కాంగ్రెస్ సోల్లు కుట్రలు చేస్తుందని బి ఆర్ఎస్ జిల్లా నేతలు గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, వనం రాములు అన్నారు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ

లోకల్ ఉన్న ప్రజాప్రతినిధులు కనీసము ఇరిగేషన్ పైన అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని

వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తాం అని తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చిన వీళ్ళకు కనీసం వ్యవసాయం పైన మినిమం అవగాహన కూడా లేదు. ఎలినో పోయి వర్షాలు పడి వాటర్ వస్తే ఎట్లా ఉపయోగించుకోవాలి అనే సోయి కూడా లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికని

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు అనుక్షణం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే ఉన్నాడు.వర్షాలు వస్తున్నాయి. డ్యాముల నీళ్లు విడుదల చేయాలి రైతులను ఆదుకోవాలి చెరువులు నింపాలి గుంటలు నింపాలి అని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న నిమ్మకు నిరెతిన్నట్లు ఉన్నారని వివరించారు. నీళ్ల మీద, రైతుల మీద, వ్యవసాయం మీద బాధ్యత, మమకారం, సోయి లేని సన్నాసులు ఈ కాంగ్రెసోళ్ళు నిన్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 11న నార్లాపూర్ ముట్టడిస్తామని హెచ్చరికలు చేసిన తరువాతే కాలువలకు నీళ్లు వదిలారు.

ఇప్పటికి కూడా గుడిపల్లి రిజర్వాయర్ లో నీళ్లు ఎత్తిపోస్తున్నారు. కానీ కాలువలకు ఈ క్షణం వరకు వదల్లేదని

బీఆర్ఎస్ హెచ్చరికల తరువాతనే ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లిలో మోటార్లు ఆన్ చేశారని

తాగునీటి కోసమే ఎల్లూరు, గుడిపల్లి, జొన్నలబొగుడ రిజర్వాయర్లు నింపేందుకు ప్రయత్నించారు. కానీ రైతులకు సాగునీరు ఇవ్వడానికి కాదు. ఇప్పటికి కూడా ఎక్కడా రైతులకు సాగునీరు విడుదల చేయడం లేదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి కేఎల్ఐ పరిధిలోని 500 చెరువులు, కుంటలు వెంటనే నింపాలి. రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హెచ్చరికల నేపథ్యంలోనే ప్రభుత్వం పూర్తి స్థాయిలో మోటార్లు ఆన్ చేసింది. నిన్న సాయంత్రం వరకు ఎల్లూరు, జొన్నలబొగుడలో నడిచింది ఒక్కటే మోటారు. ప్రస్తుతం కూడా జొన్నల బొగుడలో ఒక్కటే మోటారు నడుస్తుంది

గుడిపల్లిలో ఈ క్షణం వరకు నీళ్లు విడుదల చేయలేదు. బీఆర్ఎస్ హెచ్చరికలతో కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు

కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి, శంకర్ నాయుడు మన్యం సాయినాథ్ రాజశేఖర్ సహాదేవ్ వడ్డె రమేష్ సాయిరెడ్డి వడ్డె శీను మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లిలో -వోల్టేజ్‌కు చెక్...

**నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు**

**- పోచమ్మ గుడి వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్**

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాలతో పనులు**

**- సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణ చొరవ**

**- విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందన్న అధికారులు**

జడ్చర్ల, ఆగస్టు 08, (విజన్ ఆంధ్ర) : జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారంగా విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది.

గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు, సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణ చొరవతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్తంభాలను నెలకొల్పుతున్నారు.




ట్రాక్టర్ సహాయంతో స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ చర్యలతో గ్రామంలోని ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే, సర్పంచ్ పంచాయతీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడు కృష్ణమాచారి కుటుంబానికి బీజేపీ నాయకుల ఆర్థిక సాయం

చారకొండ,ఆగస్టు 08(విజన్ ఆంధ్ర)బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన బత్తోజు కృష్ణమాచారి దశదిన కర్మ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

బీజేపీ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కృష్ణమాచారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రూ.5,000 అందించారు. శిరుసనగండ్లకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి రూ.12,000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బత్తోజు కృష్ణమాచారి బీజేపీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నాయకుడని, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, కృష్ణమాచారి కుటుంబానికి బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిళ్ల దుర్గ



ప్రసాద్,కల్వకుర్తి వార్డు కౌన్సిలర్ బోడ నరసింహ,చారకొండ మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ, మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఇరువేంటి వెంకటేశ్వర్లు,ఈర్లపల్లి విష్ణు, పసుల అనూష శ్రీనివాస్, సీనియర్ నాయకులు అంగోతు రవి నాయక్,శ్రీనివాస్ యాదవ్, వెంకట్ చారి,నరేష్ యాదవ్, వాటం యాదగిరి తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్చర్లలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి:



**- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**
**- వర్షపు నీటి కాల్వలు, చీన పనుల తనిఖీ**
**- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశం**
**- ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలి**
**- నాణ్యత, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచన**

జడ్చర్ల / ఆగస్టు 08, (విజన్ ఆంధ్ర) : జడ్చర్ల మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జడ్చర్లలో కొనసాగుతున్న వర్షపు నీటి కాల్వల పనులు, జాతీయ రహదారి విస్తరణ పనులు, కల్వర్టు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించిన సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల మధ్య సమన్వయంతో పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనులు జరుగుతున్న సమయంలో సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నాణ్యత మరియు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

గద్వాల ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా జిల్లెడబండ గ్రామంలో పండుగ సాయన్న జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రాలంపాడు నరసింహులు , కొత్తపల్లి లక్ష్మన్న,రేకులపల్లి సవరన్న, పరుశరాముడు, అంజి, ఉ పసర్పంచ్ సవరన్న, గ్రామసర్పంచు,నెంబరుహరికృష్ణ,వాడునెంబర్ రంగన్న , రాముడు,అంజి ,రవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## చారకొండలో ఇక ప్రజావాణి..

**- ప్రతి సోమవారం ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి..**

**-ఎంపీడీఓ శంకర్ నాయక్**

చారకొండ,ఆగస్టు 08(విజన్ ఆంధ్ర)చారకొండ మండల ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీఓ శంకర్ నాయక్ పేర్కొన్నారు.మండలంలోని ప్రజలు తమ సమస్యలు,ఫిర్యాదులను ప్రజావాణిలో అధికారులకు నేరుగా అందజేయవచ్చని తెలిపారు.

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు.మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# బాడ్సి ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు

**- ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ అందుకున్న సంఘం సభ్యులు**
**- నిధులు మంజూరు పట్ల హర్షం**



నిజామాబాద్ రూరల్ ఆగస్టు 07:( విజన్ ఆంధ్ర ) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మోపాల్ మండలం బాడ్సి గ్రామంలో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను ఎమ్మెల్యే వారికి అందజేశారు.

ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ నేతృత్వంలో ఎమ్మెల్యేను కలిసి శాలువతో సత్కరించారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపిన ఎమ్మెల్యే .. గ్రామస్తులు అందరి సమిష్టిగా ఉంటూ.. గ్రామాభివృద్ధిలో ముందుండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొడుగు రాజు, బాల్ రాజు గోపాల్, గంగన్న, అను,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

**- కొత్త అప్రోచ్ రోడ్లు, MRR, CRR, హ్యామ్ రోడ్లు, వివో భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాల్లో**
**- జాప్యానికి తావివ్వొద్దువర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టుల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి**
**- ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**

నిజామాబాద్ రూరల్ ఆగస్టు 07:( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) వీరానందత్తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే .. నియోజకవర్గంలో చేపట్టిన కొత్త అప్రోచ్ రోడ్లు, వీ==, జ=== రోడ్లు, హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో నిర్మిస్తున్న వివో భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే మరమ్మతు పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత మరమ్మతులు కూడా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పలు రోడ్లలో నాణ్యత లోపాల కారణంగా అనేక చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాధనం వృథా కాకుండా ప్రతి పనిని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్మాణ పనులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# శతచండీ యాగంతో ఇందూరు పావనం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ ఆగస్టు08:( విజన్ ఆంధ్ర ) శత చండీయాగంతో ఇందూరు పావనమైందని, లోక కళ్యాణార్థం యాగం చేయడం అద్భుతమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన శత చండీయాగం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ యాగంతో ఎల్ నినో పరిస్థితులను అధిగమించి మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల యాగం ఫలితం మొదటి రోజే చూశామని సమృద్ధిగా వర్షం కురిసిందని గుర్తు చేశారు. రైతు బాగుంటే అందరూ బాగుంటారని, దేశం బాగుంటుందన్నారు. హిందూ ధర్మంలో మాత్రమే "సర్వే జన సుఖినో భవంతు" అని అంటారని, అందరికోసం వేడుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యాగం నిర్వహణకు కృషి చేసిన అన్ని సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నుడా చైర్మన్ కేశవ వేణు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మర్చంట్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల పాలిట రాబిన్ హుడ్ పండుగ సాయన్న : బండి రమేష్,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): దొరల ,పెత్తందార్ల ఆధిప త్యానికి గండికొట్టి,పేదల పక్షాన నిలబడిన తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి కార్యక్రమం మూసాపేట్ లో నిర్వహించారు. పండుగ రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ హాజరై పండుగ సాయన్నకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు తూము వేణు,రజనీకాంత్,చిన్నారావ్,శేఖర్,రమణ,నర్సింగరావు,వాసు, అమీర్ తదితరులు పండుగ సాయన్నకు నివాళులు అర్పించారు.

# శివంపేట బీరు ఫ్యాక్టరీ వ్యర్థ జలాలపై గ్రామస్తుల ఫిర్యాదు

**-- మంజీరా నదిలోకి కాలుష్య జలాల విడుదలపై విచారణ చేపట్టాలని మంత్రికి వినతి**

చౌటకూర్, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులోని బీరు ఫ్యాక్టరీ నుంచి వ్యర్థ జలాలు మంజీరా నదిలోకి కలుస్తున్నాయని ఆరోపిస్తూ గ్రామస్తులు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం సమర్పించారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే రసాయన జలాలను సరిగ్గా శుద్ధి చేయకుండానే పైపుల ద్వారా మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారని వారు ఆరోపించారు. ముఖ్యంగా వర్షాలు కురిసే సమయాన్ని ఆసరాగా చేసుకుని వ్యర్థ జలాలను నదిలోకి వదులుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. దీనివల్ల మంజీరా నది నీరు పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నదిపై ఆధారపడిన రైతులు, మత్స్యకారులు, పశుపోషకులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. కాలుష్యం కారణంగా చేపలు, ఇతర జలచరాలు మృత్యువాత పడుతున్నాయని, ఈ నీటిని సాగుకు వినియోగిస్తే పంటలు దెబ్బతింటాయని వివరించారు. మంజీరా నది నీటిని తాగు, సాగు నీటి అవసరాలకు వినియోగిస్తున్నందున అధికారులు వెంటనే స్పందించి ఫ్యాక్టరీ యాజమాన్యంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. నది నీటి నమూనాలను సేకరించి శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాలని, కాలుష్యానికి కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామస్తుల వినతిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ... వ్యర్థ జలాల విడుదలపై క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి పూర్తి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. విచారణ అనంతరం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంజీరా నది కాలుష్యానికి గురికాకుండా సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు.

# హైదరాబాద్‌కు దీటుగా మూడు మహానగరాలు..!

## వరంగల్-ఖమ్మం-కరీంనగర్‌కు గ్రోత్ కారిడార్ మాస్టర్‌ప్లాన్

-హైదరాబాద్ తరహాలో ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణానికి డీపీఆర్‌లు

-రూ.14 వేల కోట్ల ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

-మొదటి విడతలో రూ.5,681 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం

-కార్పొరేషన్ ఎన్నికల వేళ కాంగ్రెస్ అస్త్రంగా మెగా ప్రణాళిక

-ద్వితీయ శ్రేణి నగరాల రూపురేఖలు మార్చే వ్యూహానికి శ్రీకారం



వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు08(విజన్ ఆంధ్ర) ; హైదరాబాద్‌పై పెరుగుతున్న భారం తగ్గించడంతో పాటు ద్వితీయ శ్రేణి నగరాలను సమాంతర అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ) వరంగల్, ఖమ్మం, కరీంనగర్ నగరాలను అనుసంధానిస్తూ ప్రత్యేక గ్రోత్ కారిడార్ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తోంది. ఈ మూడు నగరాలకు హైదరాబాద్ తరహాలో ఔటర్ రింగ్ రోడ్లను నిర్మించి, పారిశ్రామిక, రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతమివ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ. 14 వేల కోట్ల నిధులను కోరగా, తొలి విడతలో ఐదు కీలక ప్రాజెక్టులకు రూ. 5,681.04 కోట్లకు ఆమోదం లభించింది. ఇందులో కేంద్రం తన వాటాగా 25 శాతం మేర రూ. 1,420.26 కోట్లను ఇప్పటికే విడుదల చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### ఔటర్ రింగ్ రోడ్లతో నగరాల రూపురేఖలు మార్పు

వరంగల్, ఖమ్మం, కరీంనగర్ నగరాల్లో ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో హైదరాబాద్ తరహాలో ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం డీపీఆర్‌ల తయారీ వేగంగా కొనసాగుతోంది. గ్రోత్ కారిడార్ అమల్లోకి వస్తే పరిశ్రమలు, లాజిస్టిక్స్, గిడ్డంగులు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. సీడీఎంఏ పరిధిలోని మున్సిపాలిటీలను అనుసంధానిస్తూ ప్రత్యేక అభివృద్ధి క్లస్టర్లను కూడా రూపొందిస్తున్నారు.

### టూరిజం.. పరిశ్రమలకు కొత్త కారిడార్లు

ద్వితీయ శ్రేణి నగరాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రత్యేక కారిడార్ల రూపకల్పన కూడా వేగం అందుకుంది. నల్గొండ-యాదాద్రి ప్రాంతాలను అనుసంధానిస్తూ టెంపుల్ కారిడార్, ఆదిలాబాద్-నాగోబా-బాసర-కడెం ప్రాంతాలను కలుపుతూ టూరిజం కారిడార్, మహబూబ్‌నగర్-భూత్పూర్-జడ్చర్ల ప్రాంతాల్లో పారిశ్రామిక కారిడార్, కొత్తగూడెం-పాల్వంచ-సుజాతనగర్ ప్రాంతాల్లో ఎకనామిక్ కారిడార్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ కారిడార్లు ప్రాంతీయ సమతుల అభివృద్ధికి దోహదపడతాయని అధికారులు భావిస్తున్నారు.

### ఎన్నికల వేళ రాజకీయ ప్రాధాన్యం

వరంగల్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ మెగా అభివృద్ధి ప్రణాళికలకు శ్రీకారం చుట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ రెండు కార్పొరేషన్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొన్న నేపథ్యంలో అభివృద్ధి అజెండాతో ప్రజల్లోకి వెళ్లేందుకు అధికార పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్‌కు బలమైన పట్టున్న ఈ నగరాల్లో ఇటీవల రాజకీయ సమీకరణాలు మారడంతో కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకుంది. గ్రోత్ కారిడార్, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

### ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది

ద్వితీయ శ్రేణి నగరాలను అభివృద్ధి చేయడం ద్వారా హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నియంత్రించాలన్నది ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది. ఐటీ, తయారీ రంగాలను జిల్లాలకు విస్తరించడం ద్వారా స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణతో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, ఇతర మౌలిక వసతులను ముందుగానే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భూముల విలువలు పెరగడంతో పాటు రియల్ ఎస్టేట్ రంగానికి కూడా కొత్త ఊపు లభించే అవకాశం ఉందని రియల్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అమలైతే తెలంగాణలోని ప్రధాన జిల్లా కేంద్రాలు మినీ మహానగరాలుగా రూపాంతరం చెందే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది.

## మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా విశ్వంబర్



ముధోల్: 08ఆగస్టు:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జోందలే విశ్వంబర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట శ్యాంసుందర్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం పార్టీలో చేసిన సేవలను గుర్తించు ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. దీంతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## 'నిర్దేశించిన స్థలాలలో పార్కింగ్ చేయాలి'

### - బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్

మందమర్రి, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర) : బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ బోనాల జాతరకు వచ్చే భక్తులు తమకు నిర్దేశించిన స్థలాలలో వాహనాలను పార్కింగ్ చేయాలని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ సూచించారు. శనివారం స్థానిక ఏఎంఎస్ఆర్ గార్డెన్స్ వేదికగా నిర్వహించిన పోలీస్ బ్రీఫింగ్ లో బందోబస్తుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతర బందోబస్తులో భాగంగా ప్రతి ఒక్కరు తమ విధులను నిబద్ధతతో చేయాలన్నారు. భక్తులు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. సుమారు 300 మంది సిబ్బంది జాతర బందోబస్తు విధుల్లో పాల్గొన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకృతిపై మనిషి దాడి భావితరాలకు నీటి గండం:

మనం మారుదామా లేక అంతం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 8(విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలుగు రాష్ట్రాల్లో నేడు ఎండలు మండుతున్నాయి, అకాల వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీనికి కారణం ప్రకృతి వైపరీత్యం అనుకుంటే మనం పొరబడినట్లే. ఇది ముమ్మాటికీ మనిషి చేస్తున్న స్వయంకృత అపరాధం. అభివృద్ధి పేరుతో మనం చేస్తున్న వినాశనం ఇప్పుడు మన ఉనికినే ప్రశ్నిస్తోంది.




?1. నీరు.. ఇప్పుడు ఒక ఖరీదైన సరుకు:

?ఒకప్పుడు బాటసారులకు చలివేంద్రాలు పెట్టి నీళ్లు పోసిన సంస్కృతి మనది. కానీ నేడు తాగే నీరు బాటిళ్లలో బందీ అయిపోయింది. కార్పొరేట్ శక్తులు నీటిని ఒక వ్యాపార వస్తువుగా మార్చేశాయి. సామాన్యుడు కూడా ప్రతి లీటరు నీటిని కొనుక్కోవాల్సిన దుస్థితికి రావడానికి కారణం మన సహజ వనరుల వినాశనమే.

?2. కబ్జాల కోరల్లో చెరువులు – ప్లాట్ల పేరిట విధ్వంసం:

?గ్రామాల్లో ఒకప్పుడు ఊరికి ప్రాణం పోసే చెరువులు నేడు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. స్థానిక నాయకులు, భూస్వాములు ప్లాట్ల పేరుతో చెరువులను కబ్జా చేసి, నీటి నిల్వ లేకుండా చేస్తున్నారు. దీనివల్ల:

?భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

?వర్షం పడితే నీరు వెళ్లే దారి లేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి.

3. కొండల విధ్వంసం – అడవి బాట పట్టిన మృగాలు:

?గ్రెనైట్ మరియు క్వారీల పేరుతో కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికివేయడం వల్ల వన్యప్రాణులు తమ నివాసాలను కోల్పోయి గ్రామాల్లోకి వస్తున్నాయి. కొండలు లేకపోవడం వల్ల మేఘాలను అడ్డుకునే శక్తి తగ్గి, వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. అందుకే మనం వింతైన వాతావరణ పరిస్థితులను చూస్తున్నాం.

?4. సిమెంట్ కాంక్రీట్ అడవులు – పెరిగిపోతున్న వేడి:

?ప్రతి గ్రామంలోనూ ఇప్పుడు పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి. సిమెంట్ రోడ్ల వాడకం పెరిగిపోయింది. సిమెంట్ రోడ్లు వేడిని పట్టి ఉంచుతాయి, దీనివల్ల భూమి పొల్యూషన్ పెరిగిపోతోంది. చెట్లు లేకపోవడం వల్ల గాలిలో ఆక్సిజన్ తగ్గి, కార్బన్-డై-ఆక్సైడ్ పెరిగి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్నాయి.

5. బావుల నుంచి బోర్ల దాకా:

?గతంలో ప్రతి గ్రామంలోనూ నూతులు (బావులు) ఉండేవి. అవి భూమికి ఊపిరితిత్తుల వంటివి. కానీ నేడు కేవలం బోర్లు మాత్రమే కనిపిస్తున్నాయి. వేల అడుగుల లోతుకు బోర్ల ద్వారా నీటిని తోడేయడం వల్ల భూమి లోపల ఖాళీలు ఏర్పడి, భవిష్యత్తులో భూకంపాలు వచ్చే ప్రమాదం కూడా పొంచి ఉంది.

ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది." ఇప్పటికైనా మన గ్రామాల్లో చెరువులను రక్షించుకుందాం, విచ్చలవిడిగా చెట్లను నాటుదాం. సిమెంట్ రోడ్ల కంటే పచ్చని చెట్లే మన ప్రాణవాయువు అని గుర్తిద్దాం. మన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేస్తే, రాబోయే తరాలకు మనం ఇచ్చేది ఆస్తులు కాదు శ్మశానాలు మాత్రమే.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

చేవెళ్ల, ఆగస్టు 08 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ గేట్ వద్ద శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. కందవాడకు చెందిన పామెన యాదయ్య (37) ద్విచక్రవాహనంపై మొయినాబాద్ వైపు వెళ్తుండగా.. మొయినాబాద్ నుంచి చేవెళ్ల వైపు వస్తున్న టాటా నెక్సాన్ కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్య తలకు తీవ్ర గాయాలతో పాటు కుడికాలికి, శరీరంలోని ఇతర భాగాలకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తరలించారు. యాదయ్య సోదరి పుల్లగల్ల జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# "సేవ ఒక్కటే రాజకీయం... 124 ఓట్లతో గెలిచి చూపిన కల్వకుర్తి కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు"



**- లాక్ డౌన్ రోజు నుండి నేటి వరకు ఆగని సహాయం..**

**- 80 కుటుంబాలకు నేరుగా అండ...**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 08: డబ్బుతో గెలవడం కాదు, మనిషితనంతో గెలవాలని నిరూపించిన నాయకుడు కల్వకుర్తి 14వ వార్డు కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు. రియల్ ఎస్టేట్ నుండి రాజకీయాల్లోకి వచ్చి, పదవుల కంటే ప్రజా సేవకే ప్రాధాన్యత ఇచ్చిన కారణంగా ఆయన పేరు నేడు కల్వకుర్తి పట్టణమంతా మారుమోగుతోంది.

2007లో టీడీపీ పార్టీ తరపున 9వ వార్డు గాంధీనగర్ నుండి వార్డు మెంబర్ గా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. అప్పట్లోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. 2014లో కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2020లో స్వతంత్ర అభ్యర్థిగా భార్య మంజులను రంగంలోకి దింపి 56 ఓట్లతో గెలిపించారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో చేరి పట్టణ అధ్యక్షుడిగా పనిచేశారు. 2026 ఎన్నికల్లో 124 ఓట్ల భారీ మెజారిటీతో మరోసారి 14వ వార్డు ప్రజలు ఆయనపై నమ్మకం ఉంచారు.

ఆయన రాజకీయ జీవితంలోనే కాదు, మానవత్వంలోనూ మలుపు తిరిగింది 2020 కరోనా లాక్ డౌన్ సమయంలో. దేశమంతా ఇళ్లల్లో బంధీ అయిన సమయంలో తెలంగాణలోనే తొలిసారిగా 14వ వార్డులోని 150 పేద కుటుంబాలకు 1.5 లక్షల రూపాయలు ఖర్చు చేసి నిత్యావసర సరుకులు అందించారు. అక్కడి నుండి ఆయన సేవా ప్రయాణం ఆగలేదు. ప్రతి సంవత్సరం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు 10 వేల రూపాయల సహాయం, 14వ వార్డులోని 12 నుండి 13 పేద కుటుంబాలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి 3 వేల రూపాయల నిత్యావసరాలు అందిస్తున్నారు. ఆసుపత్రుల్లో చేరిన వారికి పరిస్థితిని బట్టి వేల రూపాయల వరకు ఆర్థిక చేయూత ఇస్తున్నారు. ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి 5 వేల రూపాయలు అందజేస్తున్నారు. ఈ సేవ 14వ వార్డుకే పరిమితం కాకుండా గత



నాలుగు సంవత్సరాలుగా కల్వకుర్తి పట్టణమంతా విస్తరించింది. ఇప్పటి వరకు దాదాపు 70 నుండి 80 కుటుంబాలకు ఆయన నేరుగా అండగా నిలిచారు.

మతాలకు అతీతంగా కూడా ఆయన సేవ కొనసాగుతోంది. గత మూడు సంవత్సరాలుగా ప్రతి రంజాన్ మాసంలో 14వ వార్డులోని 55 మైనార్టీ కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. కార్తీక మాసంలో శివ, అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ, ఒక విద్యార్థి పై చదువులకు ల్యాప్ టాప్ కోసం ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత మందులు వంటివి నిర్వహిస్తున్నారు. పదవులు వచ్చినా పోయినా ప్రజలకు సేవ చేయడం ఆపలేదు. అందుకే ప్రజలు కూడా ఆయనను రెండుసార్లు గెలిపించారు.

ఇవాళ కల్వకుర్తిలో రాజకీయం అంటే కేవలం అధికారం కాదు, బాధ్యత అని చూపించిన నాయకుడిగా బావండ్ల మధు నిలిచారు. సేవే ఆయనకు అతి పెద్ద ఆయుధంగా మారి, 124 ఓట్ల మెజారిటీ రూపంలో ప్రజల ఆశీర్వాదం తెచ్చిపెట్టింది.

# కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

**బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ వాసుల బీఆర్ఎస్ బాట**

**ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సమక్షంలో పార్టీలో చేరిక**

బాచుపల్లి, ఆగస్టు 8: (విజన్ ఆంధ్ర); బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయానికి చెందిన పలువురు నివాసితులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. పేదల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం కేసీఆర్ అందించిన పాలన తమను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేస్తున్న కృషి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన అందిస్తున్న సహకారానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్దెల సత్యనారాయణ, జయరాజు, ఝాన్సీ, హైమద్, సర్దార్, నర్సింహ, మల్లేష్, దుర్గాప్రసాద్, మోహన్, లక్ష్మణ్, శ్రీనివాస్, కె. రవి, ప్రసాద్, నర్సింగరావుతో పాటు మహిళా నాయకులు నందిని, చంద్రకళ, ఎండీ. ఆస్మా, యోగిత, రత్నమ్మ, శాంతాబాయి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పీచర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ముందస్తు బోనాలు

నిర్మల్ ఆగస్ట్ 8. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం పీచర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ముందస్తు బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ కూడలిలో బోనాలతో ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో తలపై బోనాలతో నృత్యం చేస్తూ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయికృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన ఎస్ఆర్ నాయక్‌నగర్ నూతన కమిటీ**

**అభివృద్ధి పనులకు అవసరమైన సహకారం అందిస్తానని హామీ**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 8: (విజన్ ఆంధ్ర); సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్‌నగర్ నూతన కమిటీ సభ్యులు శనివారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు టి. బాబి (సాయి చరణ్) ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కూన శ్రీశైలం గౌడ్ స్పందిస్తూ కాలనీల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తూ ఎస్ఆర్ నాయక్‌నగర్ అభివృద్ధికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గోగినేని శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ కిషోర్ రవిచంద్రన్, వైస్ ప్రెసిడెంట్లు వై. ప్రదీప్‌రెడ్డి, జి.ఎస్. కిషోర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగ శిరోమణి, ట్రెజరర్ వర్మ, జాయింట్ సెక్రటరీలు రాఘవేంద్రరావు, ఆర్. సురేష్ నాయక్, చంద్రకాంత్, భాగ్యరావు, యూనస్, మాల్యాద్రి తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోరు అభివృద్ధిలో ఐక్యత:

**-పార్టీలకు అతీతంగా కూకట్‌పల్లి అభివృద్ధికి కలిసి పనిచేద్దాం**

**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతోనూ ఇదే కోరాం**

**బండి రమేష్**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గం వసంత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఎంఆర్, విశ్వంభర కాలనీల్లో మాకినేని యాక నారాయణ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. కాలనీల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలపై ప్రజల నుంచి వివరాలు సేకరించి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, జేఎన్‌టీయూ సమీపంలో స్కైవాక్, గోపాల్‌నగర్--మంజీరా రోడ్డు అభివృద్ధి పనులతో పాటు మైసమ్మ చెరువు, కాముని చెరువు, సున్నం చెరువు, ఐడీఎల్ చెరువుల పరిరక్షణ, అభివృద్ధికి హైడ్రా సహకారంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంసీ కమిషనర్ సృజనను కలిసి చర్చించినట్లు వెల్లడించారు. సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయంగా పోరాడుదాం , ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మాత్రం అందరం కలిసి ముందుకు సాగాలి. కూకట్‌పల్లి అభివృద్ధే మనందరి ఉమ్మడి లక్ష్యం కావాలి. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కూడా కోరడం జరిగింది, ప్రజల సంక్షేమం కోసం అవసరమైన చోట కలిసి పనిచేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు" అని బండి రమేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ బాబు, సాయిబాబు చౌదరి, రంగమోహన్, చవ్వ శ్రీనివాస్, మాధవరెడ్డి, శివరామకృష్ణ, నవీన్, గోపాల్ చౌదరి, రమణ, వాసు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం

**సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతా: కంది శ్రీరాములు**

**చేనేత వస్త్రాల వినియోగంపై విస్తృత అవగాహన..**

**కార్మికులకు మార్కెట్, గిట్టుబాటు ధరల కోసం కృషి**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, వారి సంక్షేమం కోసం తనవంతు పోరాటం చేస్తానని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా చేనేత సెల్ నూతన కన్వీనర్ కంది శ్రీరాములు అన్నారు. వనస్థలిపురంలోని కర్నాటి గార్డెన్స్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ సభ సందర్భంగా కంది శ్రీరాములును బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా చేనేత సెల్ కన్వీనర్‌గా నియమించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ కర్నాటి ధనంజయ ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంది శ్రీరాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అప్పగించిన బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నానని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనను ప్రోత్సహించిన



మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, నూతనంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గిరి వర్ధన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**చేనేతకు పూర్వ వైభవం తీసుకురావాలి**

చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని కంది శ్రీరాములు పేర్కొన్నారు. తరతరాలుగా చేనేత వృత్తినే ఆధారంగా చేసుకుని జీవిస్తున్న కార్మికులు ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మేడ్చల్ అర్బన్ జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలు చేనేత వస్త్రాలను అధికంగా వినియోగించేలా ప్రచారం నిర్వహించడంతో పాటు కార్మికులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు, గిట్టుబాటు ధరలు కల్పించే దిశగా కృషి చేస్తానన్నారు.

**సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి**

చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అర్హులైన ప్రతి కార్మికుడికి అవగాహన కల్పిస్తామని కంది శ్రీరాములు తెలిపారు. పథకాల ప్రయోజనాలు అర్హులకు అందేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకాన్ని పురస్కరించుకుని చేనేత దినోత్సవ సభకు హాజరై అభినందించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత రంగ ప్రముఖులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు."పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ప్రధాన లక్ష్యం. నాయకులు, కార్యకర్తల సహకారంతో చేనేత కార్మికుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తాను. నాకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ చేనేత రంగ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను" అని కంది శ్రీరాములు అన్నారు.

# అమ్మవారికి బోనమెత్తిన క్షత్రియ స్కూల్ విద్యార్థులు ..



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 8 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మండల కేంద్రంలోని క్షత్రియ స్కూల్ విద్యార్థులు ఆషాడ మాసపు బోనాల ఉస్తావా కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా శ్రీమతి అల్జాపూర్ అర్చన శ్రీనివాస్ గారు. జ్యోతి ప్రజ్వలన భావించి ప్రారంభించారు క్షత్రియ విద్యా సంస్థల కోశాధికారి శ్రీ అల్జాపూర్ గంగాధర్ గారు సెక్రెటరీ శ్రీ అల్జాపూర్ దేవేందర్ గారు డైరెక్టర్ శ్రీ అల్జాపూర్ వీరేంద్ర యశస్విని శ్రీ అల్జాపూర్ జయంత్ ఐశ్వర్య గారు కుమారి అల్జాపూర్ శ్రీదేవి ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ ఒగ్గు విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో నిర్వహించుకునే బోనాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికా అని అన్నారు ఆదిశక్తి పరాశక్తి అయిన మహంకాళి అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు విద్యార్థుల ప్రత్యేక సంప్రదాయాల దుస్తులతో బోనమెత్తిన దృశ్యం మరియు పోతురాజుల విన్యాసాలతొ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ గారు మాట్లాడుతూ బోనం అంటే భోజనం అని అమ్మవారికి సమర్పించే నైవేద్యమే బోనమని పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అమ్మవారి స్తుతిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను విశేష ఆకర్షణగా నిలిచాయి పోతురాజుల విన్యాసాలు ఈ కార్యక్రమానికి హైలెట్ ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో 48 రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలు

ప్రభుత్వ గుర్తింపు ఉన్నవి 8 మాత్రమే ఆర్టీఐ ద్వారా వెల్లడించిన పాఠశాల విద్యాశాఖ సంఘాల సంఖ్యను తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి

రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

అక్కన్నపేట, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో 48 రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయని పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. వీటిలో 8 సంఘాలకు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు ఉన్నట్లు తెలిపింది. ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించిన వివరాలు కోరుతూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా విద్యాశాఖ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది.

ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాలు

పీఆర్టీయూ టీఎస్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్), టీఎస్ జీహెచ్ఎంఏ, టీఆర్టీఎఫ్, టీఎస్ యూటీఎఫ్, ఎస్టీయూ టీఎస్, టీపీటీఎఫ్, టీఎస్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్ పీటీఏ)లకు ప్రభుత్వ గుర్తింపు ఉన్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. మొత్తం సంఘాల్లో నాలుగింటికి మాత్రమే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం ఉన్నట్లు తెలిపింది.

ఒకే పేరుతో పలు సంఘాలు

రాష్ట్రంలో ఒకే తరహా పేర్లతో పలు ఉపాధ్యాయ సంఘాలు కొనసాగుతున్నట్లు ఆర్టీఐ సమాధానంలో వెల్లడైంది. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలు ఆరు, గిరిజన ఉపాధ్యాయ సంఘాలు మూడు, ఆదివాసీ టీచర్స్ పేరుతో ఒక సంఘం ఉన్నట్లు సమాచారం.

పీఆర్టీయూ టీఎస్‌తో పాటు పీఆర్టీయూ తెలంగాణ పేరుతో మరో సంఘం, ప్రోగ్రెస్సివ్ టీచర్స్ యూనియన్ పేరుతో ఇంకో సంఘం ఉన్నట్లు పేర్కొంది. ఎస్టీయూ పేరుతో రెండు సంఘాలు, యూటీఎఫ్ పేరుతో రెండు సంఘాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

ఉర్దూ ఉపాధ్యాయుల కోసం మూడు సంఘాలు, బహుజన పేరుతో మూడు సంఘాలు ఉన్నట్లు విద్యాశాఖ తెలిపింది. హెచ్ఎంల కోసం రెండు, ప్రైమరీ హెచ్ఎంలు, పీఈటీలు, పీడీల కోసం మూడు సంఘాలు ఉన్నాయి. ప్రైమరీ, సెకండరీ గ్రేడ్ టీచర్ల కోసం రెండు, గవర్నమెంట్ టీచర్ ఆర్గనైజేషన్స్ పేరుతో మూడు సంఘాలు ఉన్నట్లు వెల్లడించింది.

సంఘాల సంఖ్యను తగ్గించాలి

రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాల సంఖ్యను తగ్గించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. శాసనమండలిలో ముగ్గురు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉన్నందున ఇన్ని సంఘాల అవసరం లేదని పేర్కొన్నారు.

ప్రభుత్వ గుర్తింపు పొందేందుకు 25 శాతం సభ్యత్వం ఉండాలనే నిబంధన ఉందని, ఈ లెక్కన నాలుగు సంఘాలకు మాత్రమే గుర్తింపు దక్కే అవకాశం ఉన్నప్పటికీ ఎనిమిది సంఘాలకు గుర్తింపు ఇవ్వడం గమనార్హమని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ వివరాలు రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాల నిర్మాణం, ప్రభుత్వ గుర్తింపు విధానంపై మరోసారి చర్చకు దారితీశాయి.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వాజేడు,ఆగస్టు8(విజన్ ఆంధ్ర): సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పేరూరు వైద్యాధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం శ్రీరామ్ నగర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం పేరూరు ఆస్పత్రిలో 20 మంది గర్భిణి స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు చేశారు.ఐరన్-పోలిక్ యాసిడ్ మాత్రలు, పోషకాహారం పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాల్, హెచ్ వి సరిత తదితరులు పాల్గొన్నారు

# బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానాలు

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు**

**పలు శుభకార్యాలకు హాజరుకావాలని నాయకులు, కాలనీ ప్రతినిధుల ఆహ్వానం**

దుందిగల్, ఆగస్టు 8: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు శనివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న అమ్మవారి బోనాల ఉత్సవాలు, ఇతర శుభకార్యాలకు హాజరుకావాలని నాయకులు, కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానించారు.



# సహకార సంఘాల అభివృద్ధికి పిఏసీఎస్ చైర్మన్ లు సమర్ధవంతంగా పని చేయాలి

- రైతుల కష్టాలు తెలిసిన రైతులకే దక్కిన రైతు సహకార సంఘం చైర్మన్ ల పదవులు.

- నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్.

- నందిగామ మండలంలో భాధ్యతలు చేపట్టిన పిఏసీఎస్ చైర్మన్ లు.

- చైర్మన్ లుగా కుందారపు వెంకట్ రెడ్డి,పసుల బుచ్చయ్య,అంబటి ప్రభాకర్

నందిగామ:ఆగస్టు 08(విజన్ ఆంధ్ర న్యూస్); రైతుల కష్టాలు తెలిసిన రైతులకే రైతు సహకార సంఘం చైర్మన్ ల పదవులు దక్కాయని, నూతనంగా ఎన్నికైన పిఏసీఎస్ చైర్మన్ లు,వైస్ చైర్మన్ లు సహకార సంఘాల అభివృద్ధికి సమర్ధవంతంగా పని చేయాలని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్ అన్నారు.నందిగామ మండల పరిధిలో నియమితులైన రైతు సహకార సంఘం చైర్మన్ లు.నందిగామ సహకార పరపతి సంఘం చైర్మన్ గా కుందారం వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ పాత్లావత్ తర్య,డైరెక్టర్లు అగ్గి అంజయ్య గౌడ్,చెన్నగల్ల జంగయ్య,ఏకుల అరుణమ్మ అంజయ్య,కేశమోని అంజయ్య యాదవ్, పాలకొండ జనార్దన్,మేగవత్ రవి,గంగిశెట్టి సుగుణమ్మ,మెక్కొండ యాదయ్య గౌడ్,మర్క రమేష్,జంగా శ్రీను యాదవ్,కుమ్మరి లక్ష్మయ్యలు ఎన్నిక కాగా,చేగూర్ సహకార పరపతి సంఘం చైర్మన్ గా పసుల బుచ్చయ్య, వైస్ చైర్మన్ దుబ్బా లక్ష్మయ్య,డైరెక్టర్లు బుగ్గ శివ శంకర్,పబ్బే శ్రీశైలం, నర్సింలు,గుండాల జంగయ్య గుండాల సమూలయ్య,బొడ్డ రామకృష్ణ,జట్ట మహేందర్, ఎన్ శంకరమ్మ,మూడవత్ శంకర్,సి.నర్సింహా, గుండు శివకుమార్ లు ఎన్నిక కాగా,మేకగూడ సహకార పరపతి సంఘం చైర్మన్ గా అంబటి ప్రభాకర్,వైస్ చైర్మన్ విగ్నేశ్వర్ రెడ్డి,డైరెక్టర్లు ఎం.శ్రీను,ఎం.ప్రవీణ్ రెడ్డి,పాముల శ్రీనివాస్, కేశమోని రమేష్,సభవత్ శంకర్,కళ్లెం మల్లికార్జున్ రెడ్డి,చాకలి యాదయ్య,ఎమ్మె శ్రీశైలం,ఎల్లారం రవీందర్ రెడ్డి,ఫరిదా బేగం, మామిళ్లపల్లి మణెమ్మ లు భాధ్యతలు చేపట్టారు. శనివారం నందిగామ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో నూతనంగా ఎన్నికైన సహకార పరిమితి పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసినవాళ్లకే పదవులు దక్కాయని, రైతుల కష్టాలు తెలిసిన రైతులకే రైతు సహకార సంఘం చైర్మన్ ల పదవులు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్పంచులు కొమ్ము కృష్ణ,మంకాల శ్రీశైలం, గొర్లపల్లి అశోక్,ఉప సర్పంచులు సారా వెంకటేష్ గౌడ్,ఆవులమంద శివశంకర్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలి కృష్ణ,మాజీ మండల అధ్యక్షుడు జంగా నర్సింహ యాదవ్,
మండల పరిధిలోని ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల అనుభవం భావితరాలకు మార్గదర్శనం

- యోగా, ధ్యానంతో ఆరోగ్యకర జీవనం.. సీనియర్ సిటిజన్ల సేవలు ఆదర్శనీయం,
- కేపీహెచ్‌బీలో యోగా డే వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ 3వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్స్ భవన్‌లో శనివారం నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ యోగా డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యోగా గురువులతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించిన సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయసు పెరిగినప్పటికీ యోగా, ధ్యానం చేస్తూ, తమ పనులను తామే చేసుకుంటూ ఉత్సాహంగా జీవిస్తున్న సీనియర్ సిటిజన్లు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఆరోగ్యం పట్ల వారు చూపిస్తున్న శ్రద్ధ, జీవితంపై పాటిస్తున్న క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం వంటి ఎన్నో మంచి లక్షణాలను ప్రతి ఒక్కరూ వారి నుంచి నేర్చుకోవాలని సూచించారు. పెద్దలు తమ జీవితంలో ఎదుర్కొన్న అనుభవాల ఆధారంగా అందించే సూచనలు యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వారి మాటలకు గౌరవం ఇచ్చి, వారి అనుభవాలను స్వీకరించి జీవితంలో పాటిస్తే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న భావనతో యోగా, ధ్యానాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా, ధ్యానం ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, యోగా గురువులు, సీనియర్ సిటిజన్లు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వదీప్తి స్కూల్‌లో పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్ ప్రారంభం

- ఒలింపియాడ్, ఐఐటి, నీట్, సైనిక్ స్కూల్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.. ప్రారంభించిన కొయ్యూర్ సర్పంచ్ కొండ రాజమ్మ



మల్హర్, ఆగస్టు 8 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు విశ్వదీప్తి స్కూల్‌లో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నరికొత్త ముందడుగు పడింది. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో ఒలింపియాడ్, ఐఐటి , నీట్ , ఫౌండేషన్ కోర్సులతో పాటు నవోదయ, గురుకుల, ఏకలవ్య మరియు సైనిక్ స్కూల్ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, ముఖ్య అతిథులుగా మిస్టర్ జాసన్ జార్జ్, కొయ్యూర్ గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ , మరియు పి.టి.ఎ ప్రెసిడెంట్ కోదూరి సంతోష్ హాజరై, జ్యోతిప్రజ్వలన చేసి కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. కె. సుదర్శనన్, పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ వర్గీస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన పోటీ పరీక్షల శిక్షణను అందించాలనే లక్ష్యంతోనే ఈ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడిచర్లలో ఘనంగా ఐత ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

హాజరైన సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు



మల్హర్, ఆగస్టు 08 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో తాడిచర్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, ఐత ప్రకాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిరంతరం ప్రజల సేవలో ఉంటూ, మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు,మాజీ సర్పంచ్ అశోక్ రావు, కేసారపు చంద్రయ్య, మల్కా ప్రకాష్ రావు, పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- సర్పంచ్ తొడసం రేణుక నాగోరావు

నార్నూర్, అగస్టు 8(విజన్ ఆంధ్ర): ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, వారి భవిష్యత్‌కు పటిష్టమైన పునాది వేయాలని మార్కాపూర్ సర్పంచ్ తొడసం రేణుక నాగోరావు అన్నారు. శనివారం మండలంలోని మార్కాపూర్ దిశా మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యతోపాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, మంచి నడవడిక వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, పుస్తకాలు అందుబాటులో ఉంటే వారు మరింత ఉత్సాహంగా చదువుకుంటారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఒకే ఆధార్.. రెండు పేర్లు.. రెండు జీతాలు !

వేర్వేరు శాఖల్లో ఉద్యోగులుగా లక్షల్లో వేతనాలు
పోలీసు, విద్య, వైద్యం, రెవెన్యూ శాఖల్లో అనుమానాస్పద కేసులు
40 ఆధార్ నంబర్లపై 80 మంది ఉద్యోగులను గుర్తించిన ఆర్థికశాఖ
అత్యవసర విచారణకు సీఎస్ ఆదేశాలు
అక్రమాలు తేలితే క్రిమినల్ కేసులు.. సహకరించిన అధికారులపైనా చర్యలు
వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

అక్కన్నపేట, ఆగస్టు 8 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపుల్లో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఒకే ఆధార్ నంబర్‌తో వేర్వేరు పేర్లతో, వేర్వేరు శాఖల్లో ఉద్యోగులుగా నమోదై ఇద్దరు చొప్పున జీతాలు పొందుతున్న 80 మంది వివరాలను ఆర్థికశాఖ గుర్తించినట్లు సమాచారం. 40 అనుమానాస్పద ఆధార్ నంబర్లపై ఈ వివరాలు బయటపడినట్లు తెలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ సమీకృత ఆర్థిక నిర్వహణ, సమాచార వ్యవస్థ (ఐఎఫ్‌ఎంఐఎస్)లో ఉద్యోగుల వివరాలను పరిశీలించే క్రమంలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. రెగ్యులర్, గ్రాంట్ ఇన్ ఎయిడ్, తాత్కాలిక ఉద్యోగుల ఆధార్ వివరాలను పరిశీలించగా ఒకే ఆధార్ నంబర్‌తో వేర్వేరు పేర్లు, వేర్వేరు ఉద్యోగ ఐడీలతో జీతాలు పొందుతున్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది.

పలు కీలక శాఖల్లో..

పోలీసు, రెవెన్యూ, విద్య, పంచాయతీరాజ్, ప్రజారోగ్యం, ఉన్నత విద్య, నీటిపారుదల తదితర శాఖల్లో ఇలాంటి అనుమానాస్పద కేసులు గుర్తించినట్లు ఆర్థికశాఖ పరిశీలనలో తేలింది. కొన్ని సందర్భాల్లో ఒకే ఆధార్ నంబర్‌పై వేర్వేరు వ్యక్తుల పేర్లు నమోదై ఉండటంతో పాటు, పురుషుడు--మహిళ పేర్లతోనూ జీతాలు చెల్లించినట్లు గుర్తించినట్లు సమాచారం.

ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల్లో సంబంధిత ఉద్యోగులకు చెల్లించిన వేతనాలను కూడా అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. కొందరికి రెండు ఉద్యోగ ఐడీలపై కలిపి లక్షల రూపాయల వేతనాలు చెల్లించినట్లు గుర్తించినట్లు సమాచారం.

మోసమా.. సాంకేతిక తప్పిదమా?

ఒకే ఆధార్ నంబర్ వేర్వేరు ఉద్యోగుల వివరాల్లో ఎలా నమోదైంది? ఉద్యోగులే ఉద్దేశపూర్వకంగా మోసానికి పాల్పడ్డారా? ఆర్థికశాఖ లేదా సంబంధిత శాఖల్లోని అధికారుల ప్రమేయం ఉందా? లేక ఆధార్ డేటా లేదా ప్రభుత్వ సాఫ్ట్‌వేర్ వ్యవస్థల్లో సాంకేతిక లోపం కారణమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వ్యవహారం సాధారణ సాంకేతిక తప్పిదమైతే ప్రభుత్వం అంతర్గతంగా సరిదిద్దే అవకాశం ఉన్నప్పటికీ, అనుమానాస్పదంగా రెండు జీతాల చెల్లింపులు జరిగినట్లు గుర్తించడంతో ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది.

సీఎస్ అత్యవసర విచారణకు ఆదేశం

ఒకే ఆధార్ నంబర్‌పై వేర్వేరు ఉద్యోగులుగా నమోదై రెండు వేతనాలు పొందుతున్న వ్యవహారాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత శాఖల్లో అత్యవసరంగా శాఖాపరమైన విచారణలు చేపట్టాలని ఆదేశిస్తూ సర్క్యులర్ జారీ చేశారు.

ఉద్యోగులు వాస్తవాలను దాచిపెట్టి ఒకటి కంటే ఎక్కువ జీతాలు పొందినట్లు తేలితే తెలంగాణ సివిల్ సర్వీస్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమంగా పొందిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయడంతో పాటు అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

అధికారుల ప్రమేయం తేలితే చర్యలు

రెండు వేతనాల చెల్లింపులకు అధికారులు ఉద్దేశపూర్వకంగా సహకరించినా, విషయం తెలిసి కూడా నిర్లక్ష్యం వహించినా వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించినట్లు సమాచారం. మోసం, ఫోర్జరీ, అధికారిక రికార్డుల తారుమారు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం వంటి అంశాలు విచారణలో తేలితే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

ఈ మొత్తం వ్యవహారంపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. విచారణ పూర్తయితే ఒకే ఆధార్‌పై రెండు ఉద్యోగాలు, రెండు జీతాల వెనుక అసలు కారణం ఏమిటన్నది తేలే అవకాశం ఉంది.

# విచారణలో నూతన పద్ధతులను ఉపయోగించాలి...

**ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలి..**

**నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి..**

**డిఐజి భాస్కరన్...**

బోధన్, ఆగష్టు 08(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ ఠాణా ను డిఐజి ఆర్. భాస్కరన్ (బాసర జోన్) శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సిబ్బందికి అందుబాటులో ఉన్న భద్రతా పరికరాలు, ఆయుధాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ తదితర అంశాలను పరిశీలించి వాటి నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు ఫిర్యాదుల నమోదు విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం కోసం వచ్చే ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని స్పందించాలని తెలిపారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల డిజిటల్ నిర్వహణ సిబ్బంది హాజరు, డ్యూటీ విధానాలు తదితర అంశాలపై కూడా డి.ఐ.జి. ఆరా తీశారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా క్రమశిక్షణతో పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రధానంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. బోధన్ పోలీస్ స్టేషన్ సరిహద్దులో మహారాష్ట్ర వునందున అన్నీ ప్రధాన రహదారులపై నిఘా పటిష్టపరిచాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసం యువతను ఎల్లప్పుడూ చైతన్యవంతులను చేయాలని అన్ని గ్రామాలలో డ్రగ్స్ వాడకం నిషేధమని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతీ కేసులో ఇన్వెస్టిగేషన్ నందు ప్రస్తుతం ఉన్నటువంటి టెక్నాలజీ పద్ధతులను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ తనిఖీలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఎసిపి పి.శ్రీనివాస్, ఎస్హెచ్ఓ వెంకటనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్, టౌన్ ఎస్సై హబీబ్ ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి అండగా...

### – పదో తరగతి మిత్రులు

మల్హర్, ఆగస్టు 08 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఎండి అక్బర్ కుమారుడు రిజ్వాన్ ఇటీవల పాముకాటుకు గురై అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రిజ్వాన్ తండ్రి అక్బర్ పదో తరగతి స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన స్నేహితులు, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమ వంతు సహాయంగా రూ. 10,000 నగదుతో పాటు ఒక రైస్ బ్యాగ్‌ను అక్బర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టసమయంలో ఆదుకోవడానికి ముందుకు వచ్చిన స్నేహితుల మానవత్వాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నతూశీర్ల ఉప సర్పంచ్ పులి రామన్న, పైడాకుల సంపత్, కుంట వానందం, బండి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నల్లబెల్లికి కేసీఆర్

## - పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభకు హాజరు



నల్లబెల్లి, ఆగస్ట్ 8(విజన్ ఆంధ్ర): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి సంస్మరణ సభకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేడు నల్లబెల్లి గ్రామానికి రానున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డితో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించనున్నారు. అనంతరం సంస్మరణ సభలో పాల్గొని పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజా జీవితం, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం, నర్సంపేట ప్రాంత ప్రజల కోసం చేసిన సేవలను స్మరించనున్నారు. కేసీఆర్ రాకతో నల్లబెల్లిలో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పెద్ది సుదర్శన్‌రెడ్డిని అభిమానించే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో సంస్మరణ సభకు హాజరుకానున్న నేపథ్యంలో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం

ముధోల్:ఆగష్టు 08:విజన్ ఆంధ్ర : పట్టపగలే గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి మూడు తులాల 700 గ్రాముల బంగారం దొంగతనం జరిగిన ఘటన మండల కేంద్రంలోని నయాబాది కాలనీలో చోటు చేసుకుంది. ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాల ప్రకారం.. మోసిన్ హైమద్ శుక్రవారం ఇంటికి తాళం వేసి ఆర్మూర్ మండలంలోని బాల్కొండ గ్రామానికి కుటుంబ సభ్యులతో వెళ్ళాడు. దీంతో సాయంత్రం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో కాలనీవాసులు మోసిన్ హైమద్ కు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఇంట్లో బీరువా లో వస్తువులు చిందరవందరగా ఉండడంతో దొంగతనం జరిగినట్లు గమనించాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై బిట్ల పెర్సిస్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు తులాల 700 గ్రాముల బంగారం దొంగతనం బాధితుడు తెలిపాడు. శనివారం క్లూజ్ టీం అధికారులు వేలిముద్రలను సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# “పులుల గర్జనతో బతుకుతున్న నల్లమల...

**- అమ్రాబాద్ లో ప్రతి జీవికి ఒక కథ ఉంది”**

**-జీవ వైవిధ్యానికి గుండెకాయగా నిలిచిన టైగర్ రిజర్వ్...**

**- చెంచుల జ్ఞానమే అడవి శ్వాస....**





ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్టు 08:

నల్లమల కొండల మధ్య 2611 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో పరుచుకున్న అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నేడు తెలంగాణకు గర్వకారణంగా మారింది. ఇక్కడ పులి అడుగు వేసిన చోటల్లా అడవి కొత్త జీవం పోసుకుంటోంది. పులి కేవలం ఒక జంతువు కాదు, ఇది మొత్తం పర్యావరణ వ్యవస్థను నడిపించే శక్తి.

పులుల ఉనికి వల్ల అడవిలో సమతుల్యత సాధ్యమవుతోంది. జింకలు, సాంబార్ వంటి శాకాహార జంతువులు అతిగా మేత మేయకుండా పులులు అడ్డుకుంటున్నాయి. దీంతో చిన్న చిన్న మొక్కలు, గడ్డి దట్టంగా పెరుగుతున్నాయి. ఆకుపచ్చగా మారిన అడవిలో పక్షులు గూళ్లు కట్టుకుంటున్నాయి, కీటకాలు విహరిస్తున్నాయి, చిన్న జీవులకు కొత్త ఆవాసాలు ఏర్పడుతున్నాయి. ఒక పులి కోసం వేలాది జీవులు బతుకుతున్న అద్భుతం ఇక్కడ కనిపిస్తోంది.

ఈ అడవికి అసలైన వెలుగునిచ్చేది మాత్రం వేల ఏళ్లుగా ఇక్కడే నివసిస్తున్న చెంచు గిరిజనులు. అడవిని తల్లిలా చూసుకునే వారి సాంప్రదాయ జ్ఞానం ఈ రోజు పరిరక్షణకు పెద్ద బలంగా మారింది. ఏ మొక్కకు ఏ గుణం ఉంది, ఏ జంతువు ఎక్కడ తిరుగుతుంది, వర్షం ఎప్పుడు పడుతుంది అనే విషయాలన్నీ వారికి కంఠస్థం. ఇదే జ్ఞానాన్ని “వనజీవ విద్య” పేరుతో కొత్త తరానికి అందిస్తూ అటవీ శాఖ వారిని గౌరవిస్తోంది.

అమ్రాబాద్ ను కాపాడేందుకు అటవీ శాఖ కూడా అన్ని చర్యలు తీసుకుంటోంది. అక్రమ వేటను అడ్డుకునేందుకు డ్రోన్లు, కెమెరా ట్రాప్ లతో నిరంతర నిఘా పెట్టారు. వన్యప్రాణుల దాహం తీర్చేందుకు వాటర్ హోల్స్ ఏర్పాటు చేశారు. అడవి మంటలు రాకుండా ఫైర్ లైన్లు వేశారు. ప్రతి ఏటా పులులతో పాటు అన్ని జంతువుల లెక్కింపు చేసి రిజర్వ్ పరిస్థితిని తెలుసుకుంటున్నారు.

అధికారులు ఒక మాట చెబుతున్నారు. “ఒక పులిని కాపాడితే ఒక అడవి బతుకుతుంది. ఒక అడవి బతికితే మానవాళి భవిష్యత్తు సురక్షితం అవుతుంది”. అదే సందేశాన్ని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రపంచానికి చాటుతోంది.

## పందిల్ల గ్రామంలోని తొమ్మిది,పది వార్డులలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలోని 9,10 వార్డులలో సిసి రోడ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్, పాలకవర్గం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ పందిల్ల గ్రామ అభివృద్ధికి పార్టీలలో సిసి రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు మంజూరు చేశారని దీంతో 9,10 వార్డులలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు ఈ సందర్భంగా పందిల్ల గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కి గ్రామ ప్రజల తరపున సర్పంచ్ రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

